తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 177 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | సోమవారం 02 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## సైబర్ సవాళ్లను..

### డబుల్ 'ఏఐ'తో ఎదుర్కోండి




**ఢిల్లీ / శాసనసభ :** డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు, కృత్రిమ మేధ ఆధారిత డీప్‌ఫేక్‌ను దుర్వినియోగం చేయడం వంటివాటిపై ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు.వీటి కారణంగా ఎదురవుతున్న సవాళ్లను డబుల్ ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆస్పిరేషనల్ ఇండియా)ని ఉపయోగించడం ద్వారా అధిగమించాలని పోలీసులకు పిలుపునిచ్చారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నిర్వహించిన 59వ అఖిల భారత డీజీపీ/ఐజీల సమావేశం ముగింపు సందర్భంగా ప్రధాని ప్రసంగించారు. అర్బన్ పోలీసింగ్‌లో తీసుకున్న చర్యలను ప్రశంసిస్తూ.. దేశంలోని 100 నగరాల్లో వాటిని అమలు చేయాలని సూచించారు.పోలీసు సిబ్బందిపై పనిభారాన్ని తగ్గించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని ప్రధాని మోదీ సూచించారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ తదితరులతోపాటు దాదాపు 1000 మంది ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 'రైతు భరోసా'పై సీఎం రేవంత్ గుడ్‌న్యూస్

### సంక్రాంతి తర్వాత అన్నదాతల ఖాతాల్లోకి సొమ్ము



- రైతు భరోసా సొమ్ముపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ
- సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడి
- రూ. 16 వేల కోట్ల మిగులుతో తెలంగాణను కేసీఆర్‌కు అందిస్తే,
- రూ.7 లక్షల అప్పులతో రాష్ట్రాన్ని తమకు అప్పగించారు

**శాసనసభ / హైదరాబాద్ :** రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మరో తీపికబురు అందించింది. సంక్రాంతి తర్వాత రైతుభరోసా నిధులు జమచేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రూ. 16 వేల కోట్ల మిగులుతో తెలంగాణను కేసీఆర్‌కు అందిస్తే, పదేళ్ల తర్వాత రూ.7 లక్షల అప్పులతో రాష్ట్రాన్ని తమకు అప్పగించారని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇన్నేళ్ల కాలంలో ఏ ప్రభుత్వం ఇంత తక్కువ కాలంలో రుణమాఫీ చేయలేదన్న సీఎం 2018 నుంచి 2023 వరకు ఐదేళ్లలో తీసుకున్న రుణాలన్నీ ఏకకాలంలో తీర్చినట్లు వివరించారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా రైతు ఖాతాల్లో జమచేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీనికి సంబంధించిన విధి విధానాలపై చర్చించి, సంక్రాంతి పండగకి రైతు భరోసా అమలు చేస్తామని గ్యారంటీ ఇస్తున్నాను అని వెల్లడించారు.

మిగతా »»3లో

## 6 అబద్ధాలు,66 మోసాలు....

### కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై బీజేపీ చార్జిషీట్ విడుదల

- ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీలు ప్రచారం చేసిన కాంగ్రెస్
- ఈ ఏడాదిలో ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదన్న కిషన్ రెడ్డి
- కాంగ్రెస్ సంబరాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వెల్లడి



3

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచినా ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ తాజాగా చార్జిషీట్ విడుదల చేసింది.

## రాష్ట్ర ఆదాయం పెంచే సత్తా కాంగ్రెస్‌కు లేదు



3

**శాసనసభ / హైదరాబాద్ :** సుపరిపాలన అని చెప్పాల్సింది సీఎం కాదు, ప్రజలని తెలంగాణ మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. భారాస ప్రభుత్వం మంచి ఆర్థికవృద్ధితో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించిందని, కానీ ఇప్పటి ప్రభుత్వానికి ఆదాయం పెంచే సత్తా లేదని విమర్శించారు.

## కేంద్రంపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

- ప్రజలను కాపాడాలని అడిగితే తనపై దాడులు చేయిస్తున్నారని ఫైర్
- ఢిల్లీలో శాంతిభద్రతలను గాలికి వదిలేసిందంటూ కేంద్రంపై మండిపాటు
- శనివారం తనపై జరిగిన దాడిని ప్రస్తావిస్తూ అమిత్ షాపై విమర్శలు
- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరితోనూ పొత్తుపెట్టుకోబోమని వివరణ

3



**ఢిల్లీ / శాసనసభ :** ఢిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని,ప్రజలను కాపాడాలని అడిగినందుకు కేంద్ర ప్రభుత్వం తనను టార్గెట్ చేసిందని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి,ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు.లా అండ్ ఆర్డర్ విషయంలో ఢిల్లీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళితే పరిష్కారం చూపిస్తుందని తాను భావించానని కేజ్రీవాల్ చెప్పారు.

## పెద్దపల్లి జిల్లాలో

### ప్రతి ఎకరానికి సాగు నీరందిస్తాం..



**శాసనసభ / హైదరాబాద్ :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిప దికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారు దల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివా రం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరే ట్‌లోని సమావేశ మందిరంలో ఐటీ శా ఖ మంత్రి శ్రీధర్ బాబు, బీసీ, రవాణా శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్‌లతో కలి సి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరస రఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీ ంనగర్ జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారు లతో సమీక్ష నిర్వహించారు గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు,కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర)ఎత్తిపోతల పథకం,కలికో ట సూరమ్మ ప్రాజెక్టు,

మిగతా »»3లో

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకం

### మాలలంటే చిన్న చూపంటూ వివేక్

**శాసనసభ / హైదరాబాద్ :** మాలలు ఐక్యంగా ఉండి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన మాలల సింహగర్జన సభకు ఆ సామాజిక వర్గానికి చెందిన పలువురు ముఖ్య నేతలు హాజరై ప్రసంగించారు.మాలలు కదిలితే ఏం జరుగుతుందో మనం చూపిద్దామని వివేక్ అన్నారు. అంబేద్కర్ మాల, మాదిగ అని ఆలోచించలేదని..దళితులకు రిజర్వేషన్ ఇచ్చారన్నారు. కాకా కాలేజీలో ఎక్కడా మాల, మాదిగ అని తేడా ఉండదన్నారు. కాకా గుడిసెలు ఇచ్చినప్పుడు కూడా మాల, మాదిగ అని మాట్లాడలేదన్నారు వివేక్.రాజకీయ పార్టీల్లో మాలలంటే చిన్న చూపు ఉందన్నారు.

మిగతా »»3లో



## ఏటూరునాగారంలో భారీ ఎన్‌కౌంటర్..

### ఏడుగురు మావోయిస్టుల మృతి



**శాసనసభ / హైదరాబాద్ / ఏటూరు నాగారం:** ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం చల్పాక అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు.తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఎన్‌కౌంటర్‌పై పోలీసులు అధికారికంగా ధ్రువీకరించలేదు.మృతుల్లో మావోయిస్టు కీలక నేతలున్నట్లు తెలుస్తోంది. ఇల్లందు నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి భద్రు అలియాస్ పాపన్నతో పాటు అతడి దళ సభ్యులు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల్లో కురుసం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35), ఎగోలపు మల్లయ్య అలియాస్ మధు(43), ముస్సకి దేవల్ అలియాస్ కరుణాకర్(22), ముస్సకి జమున (23), జైసింగ్ (25), కిశోర్ (22), కామేశ్( 23) ఉన్నట్లు సమాచారం.

మిగతా »»3లో

## సోనియాగాంధీ కోసం గంటపాటు ఫోన్ కాల్‌లో వేచిచూశా..

### నజ్మా హెప్తుల్లా

**ఢిల్లీ / శాసనసభ :** రాజ్యసభ మాజీ డిప్యూటీ ఛైర్‌పర్సన్, ప్రముఖ రాజకీయ నాయకురాలు నజ్మా హెప్తుల్లా స్వీయ జీవితచరిత్ర "ఇన్ పర్స్యూట్ ఆఫ్ డెమోక్రసీ: బియాండ్ పార్టీ లైన్స్"అనే పుస్తకం తాజాగా విడుదలైంది. ఇందులో ఆమె కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి, తనకు మధ్య జరిగిన ఓ సంఘటన



గురించి పంచుకున్న విషయాలు బయటకు వచ్చాయి.

మిగతా »»3లో

# యుద్ధం వేళ.. రష్యా రక్షణ బడ్జెట్‌లో భారీ పెంపు




శాసనసభ / డెస్క్ : రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య దాడులు ఇటీవలి కాలంలో మరింత ఉద్ధృతమయ్యాయి. పశ్చిమ దేశాలు అందిస్తున్న ఆయుధాలతో కీవ్ దాడులు జరుపుతుండగా..ప్రత్యర్థి దేశం విద్యుత్ వ్యవస్థలే లక్ష్యంగా మాస్కో విరుచుకుపడుతోంది. ఈ పరిణామాల నడుమే 2025కు సంబంధించి రష్యా తన సైనిక వ్యయాన్ని రికార్డు స్థాయికి పెంచడం గమనార్హం.ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది రక్షణ రంగానికి 13.5 ట్రిలియన్ రూబిళ్లు (సుమారు రూ.10 లక్షల కోట్లు) కేటాయించింది. బడ్జెట్‌లో ఇది దాదాపు 32.5 శాతంతో సమానం. ఈ ఏడాది 28.3 శాతం కేటాయింపుతో పోలిస్తే ఇది ఎక్కువగా ఉండటం గమనార్హం. బడ్జెట్ ప్రణాళికలకు పార్లమెంట్ ఇప్పటికే పచ్చజెండా ఊపగా.. దేశాధ్యక్షుడు పుతిన్ కూడా తాజాగా ఆమోదం తెలిపారు.2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర, తదితర పరిణామాలు.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో చోటుచేసుకున్న అతిపెద్ద యుద్ధంగా మారాయి. వనరుల పరంగా ఇరుపక్షాలూ నష్టపోయాయి. పాశ్చాత్య మిత్రదేశాల నుంచి కీవ్ బిలియన్ల డాలర్ల సాయాన్ని పొందుతోంది. మాస్కో కూడా ఎప్పటికప్పుడు దాడులు తీవ్రతరం చేస్తోంది. ఇటీవలి నెలల్లో తూర్పు ప్రాంతాల్లో కీవ్ దళాలను వెనుకకు నెడుతోంది.మాస్కో సేనలు ఆదివారం 78 డ్రోన్లతో దాడి చేశాయని, వాటిలో 32 డ్రోన్లను ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. ఖేర్సన్‌లో ఓ మినీ బస్సుపై జరిగిన డ్రోన్ దాడిలో ముగ్గురు మృతి చెందినట్లు వెల్లడించారు. మరో ఏడుగురు గాయపడ్డారన్నారు. రష్యాలోని బ్రయాన్స్క్ ప్రాంతంలో కీవ్ డ్రోన్ దాడిలో ఓ బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. 29 డ్రోన్లను కూల్చివేసినట్లు రష్యా రక్షణ శాఖ తెలిపింది.

# గచ్చిబౌలిలో భారీగా గంజాయి పట్టివేత.. ముగ్గురు అరెస్ట్



శాసనసభ / హైదరాబాద్ : హైదరాబాద్ నగరం రోజురోజుకి మాదకద్రవ్యాలకు అడ్డాగా మారుతోందా అని అనిపిస్తోంది. కొందరు గంజాయి విక్రయించే గ్యాంగులు నగరంలో హల్చల్ చేస్తున్నాయి. ఎవరికైనా గంజాయి, డ్రగ్స్ కావాలంటే కేవలం ఫోన్ చేస్తే చాలు..మీరు ఎక్కడ ఉన్నారో అక్కడికి డెలివరీ చేసేలా సేవలు అందిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా మరోసారి హైదరాబాద్ మహానగరంలో భారీగా గంజాయి పట్టుబడింది. గచ్చిబౌలిలో భారీగా గంజాయిని శంషాబాద్ డిటిఎఫ్( డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్) అధికారులు స్వాధీనం చేసుకున్నారు.గచ్చిబౌలి నానక్‌రామ్ గూడాలో కారులో తరలిస్తున్న 20 కేజీల గంజాయిని అధికారులు సీజ్ చేశారు. ఒరిస్సా రాష్ట్రం మాల్కన్‌గిరి జిల్లాకు చెందిన బిక్రం హిరా (24) హైదరాబాద్‌కి గంజాయి తరలిస్తుండగా 20 కేజీల 13 డ్రై గంజాయి ప్యాకెట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కారు డిక్కీలో రహస్యంగా సొరగు ఏర్పాటు చేసి గంజాయి తరలిస్తున్నారు. కాగా.. నిందితుల్లో బిక్రం హిరా తప్పించుకోగా, మరో ముగ్గురిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. అనంతరం.. గంజాయి తరలిస్తున్న కారును అధికారులు సీజ్ చేశారు.

# చంచల్ గూడ జైలు అధికారులను బురిడీ కొట్టించిన ఖైదీ




శాసనసభ / హైదరాబాద్ : చంచల్ గూడ జైలు అధికారులను ఖైదీ బురిడీ కొట్టించాడు. ల్యాండ్ గ్రాబింగ్ కేసులో అరెస్ట్ అయిన సుజాయత్ అలీ నకిలీ బెయిల్ పత్రాలు సృష్టించి జైలు నుంచి పరారయ్యాడు.ల్యాండ్ గ్రాఫింగ్ కేసులో రెండు నెలల క్రితం సుజాయత్ అలీ అరెస్ట్ అయ్యాడు. రెండు నెలల క్రితం 18 మంది సభ్యులతో కలిపి సుజాయత్ అలీని నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. రెండు నెలలుగా బెయిల్ రాకపోవడంతో జైలు నుంచి పరారీకి స్కెచ్ రెడీ చేసుకున్నాడు. నకిలీ బెయిల్ పత్రాలు సృష్టించి జైలు నుంచి విడుదలై సుజాయత్ అలీ పరారయ్యాడు.సుజాయత్ అలీ కస్టడీ కోసం నార్సింగి పోలీసులు పిటిషన్ వేశారు. మరో కేసులో కస్టడీకి అనుమతించడంతో నార్సింగి పోలీసులు చంచల్‌గూడ జైలుకు వెళ్లారు. జైలులో లేని సుజాయత్ అలీని కస్టడీకి ఎలా ఇస్తారని చంచల్ గూడ అధికారులు ప్రశ్నించారు. కొన్ని రోజుల క్రితమే జైలు నుంచి బెయిల్‌పై విడుదల అయి వెళ్లిపోయారని అధికారులు చెప్పారు. బెయిల్ పత్రాలను తనిఖీ చేయగా నకిలీవని తేలడంతో అధికారులు కంగుతిన్నారు. సుజాయత్ అలీ రిమాండ్ ఖైదీ పరారీ కావడంతో డబీర్‌పురా పోలీసులకు అధికారులు ఫిర్యాదు చేశారు.

# కెనడాలో లక్షలాది వీసాలకు ముగియనున్న గడువు!




శాసనసభ / డెస్క్ : కెనడాకు పెరుగుతున్న వలసలను కట్టడి చేసేందుకు జస్టిన్ ట్రూడో ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్న విషయం తెలిసిందే.ఈ క్రమంలో కీలక విషయం వెల్లడైంది. వచ్చే ఏడాది చివరి నాటికి లక్షలాది మంది వలసదారుల తాత్కాలిక పర్మిట్‌ల గడువు ముగియనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వీరిలో అనేక మంది స్వచ్ఛందంగా దేశం వీడతారని అంచనా వేస్తున్నామని కెనడా ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ తెలిపారు.సెప్టెంబర్ 2024- డిసెంబర్ 2025 మధ్య కాలంలో దాదాపు 4.9 మిలియన్ల తాత్కాలిక వీసాదారుల గడువు ముగియనుందని కెనడా ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఇదే విషయాన్ని కామన్స్ ఇమిగ్రేషన్ కమిటీ ముందు కన్జర్వేటివ్ ఎంపీ టామ్ మియాక్ ప్రస్తావించారు. దేశం నుంచి వెళ్లిపోయే వారి విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటోందని ఆయన ప్రశ్నించారు. ఇందులో 7.66 లక్షల స్టడీ పర్మిట్ల గడువు డిసెంబర్ 2025 నాటికి ముగిసిపోతుందని, వారందరినీ కెనడియన్ బార్డర్ సర్వీసెస్ ఏజెన్సీ ట్రాక్ చేస్తుందా? అని అడిగారు.దీనిపై మంత్రి మిల్లర్ బదులిస్తూ.. దేశాన్ని వీడేందుకు అనేక మార్గాలు ఉన్నాయని, ఇందులో ఎక్కువ మంది స్వచ్ఛందంగానే వెళ్లిపోతారని అంచనా వేస్తున్నామని చెప్పారు.అయితే,తాత్కాలిక వీసాదారుల ఒదరూ దేశాన్ని వీడిపోవాల్సిన అవసరం లేదని, అందులో కొందరు రెన్యూవల్స్ లేదా పోస్టుగ్రాడ్యుయేట్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. వాటి గడువు తొమ్మిది నెలల నుంచి మూడేళ్లు ఉంటుందన్నారు. గడువు తీరినా ఇక్కడే ఉండిపోయే వారిపై చట్టపరమైన చర్యలకు సంబంధించిన అంశాన్ని సీబీఎస్‌ఏ పర్యవేక్షిస్తుందన్నారు.

# ఈవీఎంలను హ్యాక్ చేయగలనన్న వ్యక్తిపై కేసు



శాసనసభ / న్యూఢిల్లీ : ఈవీఎంలను హ్యాక్ చేయగలనని పేర్కొన్న ఓ వ్యక్తిపై ముంబయిలో పోలీసు కేసు నమోదు అయ్యింది. మెషీన్ ఫ్రీక్వెన్సీలను వేరుచేయడం ద్వారా ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయగలనంటూ సోషల్ మీడియాలో అతడు చెప్పడాన్ని ఎన్నికల సంఘంతీవ్రంగా పరిగణించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ను హ్యాక్ చేయడంతోపాటు ట్యాంపరింగ్ చేయగలనంటూ ఓ వ్యక్తి చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇటీవల మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈవీఎంల హ్యాక్ చేయడం గురించి చెప్పినట్లు తెలుస్తోంది. దీనిని తీవ్రంగా పరిగణించిన ఎన్నికల సంఘం.. అతడిని సయ్యద్ షుజాగా గుర్తించింది. ఇతడిపై మహారాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముంబయి పోలీసులు నవంబర్ 30న కేసు నమోదు చేశారు."ఈవీఎంలపై తప్పుడు వాదన లు చేస్తున్న ఈ వ్యక్తిపై ముంబయి సైబర్ పోలీసులు కేసు నమోదు చేశారు. 2019లోనూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇతడిపై దిల్లీలో కేసు నమోదైంది. ప్రస్తుతం ఇతడు ఇతర దేశంలో ఉన్నాడు' అని ఈసీ వెల్లడించింది. ఈవీఎం అనేది స్వతంత్ర వ్యవస్థ కలిగిన మెషీన్ అని.. వైఫై లేదా బ్లూటూత్ వంటి వాటితో దీనిని అనుసంధానం చేయలేమని పేర్కొంది. దీనిని ట్యాంపరింగ్ చేయడం అసాధ్యమని ఎన్నికల సంఘం మరోసారి స్పష్టం చేసింది.

# ప్రజావ్యతిరేక శక్తులపై పోరాటం

## కొనసాగిస్తా: ప్రియాంక గాంధీ




శాసనసభ / న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వయనాడ్‌లోని మనంతవాడిలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని, ప్రసంగించారు. ప్రజలకు ఉన్న హక్కులను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్న శక్తులపై తాము ఎంతో కాలంగా పోరాటం చేస్తుంటే..ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం ప్రజల గురించి కాకుండా తమ స్నేహితుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆరోపించారు. వయనాడ్‌లో వరదలు సృష్టించిన విలయంలో ప్రజలు తీవ్రంగా నష్టపోయినా కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సహాయాన్ని అందించట్లేదని మండిపడ్డారు. వయనాడ్ ఎంపీగా అక్కడి ప్రజల అవసరాలు, హక్కుల కోసం పార్లమెంట్‌లో తన గొంతుకను వినిపిస్తానని..వారి కోసం శక్తివంచన లేకుండా పని చేస్తానని అన్నారు. మన దేశంలో ఉన్న వ్యవస్థలను బలహీనం చేయడానికి ప్రయత్నిస్తున్న వారికి వ్యతిరేకంగా ప్రజలు కలిసికట్టుగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర ఏజెన్సీలను ఎన్డీఏ ప్రభుత్వం పావులుగా వాడుకుంటూ.. ప్రతిపక్షాలను భయపెట్టడానికి ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు.రెండు రోజుల కేరళ పర్యటనలో భాగంగా ప్రియాంక, రాహుల్ గాంధీతో కలిసి శనివారం వయనాడ్ లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని తిరువంబాడిలోని ముక్కం, నికంబూర్‌లోని కొలై, వండూరు, కొయ్‌కోడ్, మలప్పురం జిల్లాల్లో బహిరంగ సభల్లో పాల్గొన్నారు. నేడు మనంతవాడి ప్రాంత ప్రజలను కలిసి, వారి బాగోగులు తెలుసుకున్నారు. ఇటీవల వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో ఎంపీగా కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా విజయం సాధించిన విషయం తెలిసిందే. మొదటిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో అరంగేట్రం చేసిన ప్రియాంక గాంధీ తొలి అడుగులోనే వయనాడ్ స్థానం నుంచి భారీ విజయాన్ని నమోదు చేశారు. ఈ ఉప ఎన్నికలో తన సమీప ప్రత్యర్థిపై 4,10,931 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇదే స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన (3.64 లక్షలు) మెజార్టీని ఆమె అధిగమించారు.

# సామాన్యులకు షాక్.. భారీగా పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలు



శాసనసభ / హైదరాబాద్ : నేటి నుంచి కొత్త నెల డిసెంబర్ ప్రారంభం కావడంతో గ్యాస్ సిలిండర్ల ధరలు విపరీతంగా మారాయి. ప్రభుత్వ చమురు కంపెనీలు ప్రతి నెలా ఒకటో తేదీన ఎల్‌పిజి సిలిండర్ల ధరలను సమీక్షిస్తాయి.దీని కింద ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ గ్యాస్ ధరలను పెంచింది. 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్‌కు ఈ పెంపు జరిగింది. సాధారణ ఎల్‌పిజి అంటే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ అంటే 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ రేటులో ఎలాంటి మార్పు లేదు. కమర్షియల్ ఎల్ పీజీ సిలిండర్ల కొత్త రేట్లు డిసెంబర్ 1 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి. మీ నగరంలో గ్యాస్ సిలిండర్ ధర ఎంతకు చేరుకుందో తెలుసుకోండి-దేశంలోని నాలుగు ప్రధాన మెట్రోల్లో వాణిజ్య ఎల్ పీజీ ధరలు ఎంత పెరిగాయి?ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.16.50 పెరిగి, సిలిండర్ రూ.1818.50కి చేరింది.ముంబైలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధర సిలిండర్‌పై రూ.16.50 పెంచగా, సిలిండర్ ధర రూ.1771కి చేరింది.చెన్నైలో కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర సిలిండర్‌పై రూ.16 పెంచగా, సిలిండర్ రూ.1980.50కి చేరింది.కోల్‌కతాలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధర సిలిండర్‌పై రూ.15.50 పెంచగా, సిలిండర్ ధర రూ.1927కి చేరింది.విశేషమేమిటంటే దేశంలోని నాలుగు ప్రధాన మెట్రో నగరాల్లో కోల్‌కతాలో మాత్రమే గ్యాస్ సిలిండర్లు అత్యధిక ధరలకు లభిస్తున్నాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలు ఆగస్టు నుండి నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. డిసెంబర్‌తో సహా వరుసగా ఐదు నెలలుగా 19 కిలోల గ్యాస్ ధర పెరిగింది.నవంబర్, అక్టోబర్‌లలో ఎల్ పీజీ రేట్లు ఎంత మేరకు పెరిగాయి?నవంబర్ 1 నుండి, ఇండియన్ ఆయిల్ కమర్షియల్ ఎల్ పీజీ గ్యాస్ సిలిండర్ ధరను రూ. 62 పెంచింది. ఢిల్లీలో సిలిండర్ ధర రూ.1802కి చేరుకుంది. అక్టోబర్‌లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌పై రూ.48.50 పెంచారు.

# అలా జరిగితే సమాజం నశించిపోతుంది: ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్



శాసనసభ / హైదరాబాద్ : జనాభా తగ్గుదలపై ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాలో క్షీణత కొనసాగితే సమాజం దానంతట అదే నశించిపోతుందని పేర్కొన్నారు.నాగ్‌పూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన.. కుటుంబ ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. కుటుంబాలు సమాజంలో భాగమని తెలిపారు."జనాభా తగ్గుదల అనేది ఆందోళనకర అంశం. జనాభా శాస్త్రం ప్రకారం సంతానోత్పత్తి రేటు 2.1 కన్నా దిగువకు వెళ్తే.. సమాజం నశించే ప్రమాదం ఉంది. దానిని ఎవరూ అంతం చేయాల్సిన అవసరం లేదు. ఈ సమస్యతో ఇప్పటికే అనేక భాషలు, సంస్కృతులు కనుమరుగయ్యాయి. భారత జనాభా విధానం కూడా ఈ రేటు 2.1 కన్నా తక్కువ ఉండకూడదని చెబుతోంది. మన దేశానికి సంబంధించి ఇది కనీసం మూడుగా ఉండాలి. ఈ సంఖ్య చాలా కీలకం. ఎందుకంటే సమాజ మనుగడకు అది అవసరం" అని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.1960-2000 మధ్య రెట్టింపైన ప్రపంచ జనాభా పెరుగుదల రేటు ఆ తరవాత నుంచి తగ్గుముఖం పడుతోందని నివేదికలు చెబుతున్నాయి. ప్రతి మహిళ 2.1 మందిని కంటేనే పాతతరాన్ని భర్తీ చేసే స్థాయిలో జననాలు జరుగుతాయి. దీన్ని జనాభా భర్తీ రేటు అంటారు. 2.1కి దరిదాపుల్లో ఉన్న దేశాల్లో భారత్, అర్జెంటీనా, ట్యునీసియా ఉన్నాయి. 2.1కన్నా తక్కువ రేటు ఉన్న దేశాల్లో అమెరికా, బ్రెజిల్, మెక్సికోలు ఉండగా.. చైనా, జపాన్, దక్షిణ కొరియాల్లో అంతకన్నా తక్కువ కనిపిస్తోంది.

# కువైట్ ఎయిర్‌పోర్ట్‌లో 13 గంటలుగా భారతీయుల పడిగాపులు.. ఎంబసీ ఎంట్రీతో



శాసనసభ / హైదరాబాద్ : ముంబై నుంచి మాంచెస్టర్‌కు బయల్దేరిన విమానం కువైట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ కావడంతో భారతీయ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు 13 గంటలకుపైగా కువైట్ విమానాశ్రయంలోనే చిక్కుకుపోయారు.దాదాపు 60 మందికిపైగా భారత ప్రయాణికులు విమానాశ్రయంలోనే గంటలుగా పడిగాపులు కాస్తున్నారు. అయితే, వారికి సరైన ఆహారం కూడా అందించకపోవడంతో అవస్థలు పడుతున్నారు. తమకు సహాయం అందించేవారే లేరంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం అమెరికా, యూకే పాస్‌పోర్టులు కలిగినవారికి మాత్రమే సదుపాయాలు అందించడంతో తాము తీవ్ర అవస్థలు పడుతున్నట్లు భారత ప్రయాణికులు వాపోతున్నారు.తమను పట్టించుకోకపో వడంతో ఆగ్రహించిన కొందరు ప్రయాణికులు కువైట్ ఎయిర్‌పోర్టులో అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఎయిర్ లైన్స్ సిబ్బంది తమను వేధించారని.. అమెరికా, యూకే నుంచి వచ్చిన వారికి మాత్రమే ఎయిర్‌లైన్స్ వసతి కల్పించినట్లు పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.ముంబై నుంచి బయల్దేరిన విమానం బహ్రెయిన్ మీదుగా మాంచెస్టర్ వెళ్లాల్సి ఉండగా.. అకస్మాత్తుగా ప్రతి ఒక్కరూ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు సిద్ధం కావాలని ఎయిర్ లైన్ సిబ్బంది చెప్పారని ఓ ప్రయాణికుడు తెలిపారు. ఇంజిన్‌లో మంటలు, పొగలు వచ్చినట్లు తాను చూశానని మరో ప్రయాణికుడు వెల్లడించారు. విమానం ఎమర్జెన్సీ ల్యాండైన తర్వాత తమకు కూర్చోవడానికి కూడా స్థలం ఇవ్వలేదని మండిపడ్డారు. దీంతో తాము నేలపైనే కూర్చుకున్నామన్నారు. అయితే, ఈ వ్యవహారంపై గల్ఫ్ ఎయిర్ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనా చేయకపోవడం గమనార్హం.మరోవైపు, ఎయిర్ పోర్టులో భారతీయులు చిక్కుకున్న విషయంపై కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యాన్ని గల్ఫ్ ఎయిర్ దృష్టికి తీసుకెళ్లింది. ఎంబసీకి చెందిన బృందం ఎయిర్‌లైన్స్‌తో సమన్వయం చేస్తూ ప్రయాణికులకు సహాయం అందించేందుకు విమానాశ్రయం వద్దకు చేరుకుంది. ప్రయాణికులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకుంది.ఆ తర్వాత ఎయిర్ పోర్టులోని రెండు లాంజ్‌లను వసతి కోసం ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టింది. జీసీసీ సమ్మిట్ జరుగుతున్న దృష్ట్యా ఎయిర్ పోర్ట్ హోటల్‌లో వసతి లేదని..వీలుంటే అక్కడే వసతి కల్పిస్తామని పేర్కొంది. కువైట్‌లో దిగిన తర్వాత వీసా పొందే అవకాశం భారత పౌరులకు లేదని.. జసీసీ సదస్సు కారణంగా అన్ని ప్రభుత్వ కార్యాయాలు కూడా మూసివున్నట్లు అధికారులు వివరించారు.

# ముగ్గురు పిల్లలను కనాలి: అది ప్రమాదమంటూ మోహన్ భగవత్ ఆందోళన



శాసనసభ / హైదరాబాద్ : దేశంలో జనాభా వృద్ధి రేటు తగ్గుతుండటంపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాలో క్షీణత కొనసాగితే సమాజం దానంతట అదే నశించిపోయే ప్రమాదం ఉందని అన్నారు. నాగ్‌పూర్ లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కుటుంబ ప్రాధాన్యతను నొక్కి చెప్పారు.కుటుంబాలు సమాజంలో భాగమని మోహన్ భగవత్ స్పష్టం చేశారు. జనాభా తగ్గుదల అనేది ఆందోళనకర అంశం. జనాభా శాస్త్రం ప్రకారం సంతానోత్పత్తి రేటు 2.1 కన్నా దిగువకు వెళితే.. సమాజం దానికదే నశించి ప్రమాదం ఉంది. దాన్ని ఎవరూ అంతం చేయాల్సిన అవసరం లేదు. ఈ సమస్యతో ఇప్పటికే అనేక భాషలు, సంస్కృతులు కనుమరుగయ్యాయి అని మోహన్ భగవత్ పేర్కొన్నారు.భారత జనాభా విధానం కూడా ఈ రేటు 2.1 కన్నా తక్కువ ఉండకూడదని చెబుతోంది. మన దేశానికి సంబంధించి ఇది కనీసం మూడుగా ఉండాలి. ఈ సంఖ్య చాలా కీలకం. ఎందుకంటే సమాజ మనుగడ అది అవసరం అని మోహన్ భగవత్ స్పష్టం చేశారు. సమాజ మనుగడ కోసం కనీసం ముగ్గురు పిల్లలు కనాలని ఆయన అన్నారు.కాగా, 1960-2000 మధ్య రెట్టింపైన ప్రపంచ జనాభా పెరుగుదల రేటు ఆ తర్వాత నుంచి తగ్గుముఖం పడుతోందని నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రతి మహిళ 2.1 మందిని కంటేనే పాతతరాన్ని భర్తీ చేసే స్థాయిలో జననాలు జరుగుతాయి. దీన్ని జనాభా భర్తీ రేటు అంటారు. 2.1కి దరిదాపుల్లో ఉన్న దేశాల్లో భారత్, అర్జెంటీనా, ట్యునీషియా ఉన్నాయి.ఇక, 2.1 కన్నా తక్కువ రేటు ఉన్న దేశాల్లో అమెరికా, బ్రెజిల్, మెక్సోకోలు ఉండగా.. చైనా, జపాన్, దక్షిణ కొరియాల్లో అంతకన్నా తక్కువ రేటు ఉండటం గమనార్హం.

శాసనసభ
తెలుగు దినపత్రిక
సోమవారం 02 డిసెంబర్ - 2024

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై ఇబ్రహీంపట్నం పీఎస్‌లో ఫిర్యాదు



**శాసనసభ / హైదరాబాద్ :** భారాస నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పై గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఇబ్రహీంపట్నం పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. 'గురుకులబాట' కార్యక్రమంలో భాగంగా శేరిగూడలోని ప్రభుత్వ హాస్టళ్లకు ప్రవీణ్‌కుమార్‌తో పాటు భారాస విద్యార్థి విభాగం నేతలు వెళ్లారు.అనుమతి లేకుండా వసతిగృహంలోకి ప్రవేశించారని ప్రిన్సిపల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుస మరణాలు, ఇతర విషాద ఘటనల నేపథ్యంలో.. ఆయా విద్యాసంస్థల్లో నెలకొన్న పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు భారాస తరఫున 'గురుకుల బాట' పేరుతో కార్యక్రమాన్ని చేపట్టారు. "గురుకుల విద్యాసంస్థల నిర్వహణలో అపార అనుభవమున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో కమిటీని భారాస ఏర్పాటు చేసింది. ఆ కమిటీ రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాసంస్థలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ కాలేజీలను కమిటీ సందర్శిస్తోంది.

# ఏటూరునాగారంలో భారీ ఎన్‌కౌంటర్.. ఏడుగురు మావోయిస్టుల మృతి

మావోయిస్టుల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో ఏటూరునాగారం ఏజెన్సీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు నక్సల్స్ మృతి చెందగా.. మరో 8 మంది తప్పించుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. వీరి కోసం ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతంతో పాటు తాడ్వాయి, గోవిందరావుపేట, ఏటూరునాగారం, వెంకటాపురం, వాజేడు మండలాల్లో గాలింపు చర్యలు ఉద్ధృతం చేశారు. ప్రధాన రహదారుల మీదుగా వచ్చి పోయే వాహనాలను నిలిపి సోదాలు నిర్వహిస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.మావోయిస్టుల నుంచి ప్రతికార చర్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున అన్ని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేశారు. ఈ ఘటన నేపథ్యంలో ఏజెన్సీలో ఏం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

# పెద్దపల్లి జిల్లాలో ప్రతి ఎకరానికి సాగు నీరందిస్తాం..

పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు పండించారన్నారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తికరంగా ఉందన్నారు. డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100 శాతం ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని ఆదేశించారు. సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామన్నారు. సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లతో 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని, డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని, పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందించడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. అధికంగా లాభం చేకూరుతుందని, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలన్నారు. చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలన్నారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. పోతారం ఎత్తిపోతలకు పథకం, భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలన్నారు. నాణ్యమైన భోజనం అందేలా చూడాలి: మంత్రి పొన్నం ప్రభాకర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలో కలెక్టర్లతో పాటు ఉన్నతాధికారులు సందర్శించి నాణ్యమైన భోజనం అందేలా చూడాలి. మెస్ చార్జీలను గ్రీన్ ఛానల్ ద్వారా అందిస్తున్నామన్నారు.

# గోషామహల్ స్టేడియంలో నిర్మించబోయే ఉస్మానియా ఆసుపత్రిపై సీఎం రేవంత్ సమీక్ష



**శాసనసభ / హైదరాబాద్ :** గోషామహల్ స్టేడియంలో నిర్మించబోయే ఉస్మానియా ఆసుపత్రిపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆస్పత్రి రహదారులపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.రహదారుల నిర్మాణం కోసం తక్షణమే సర్వే ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలు తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అన్నీ శాఖలతో సమన్వయం కోసం నోడల్ ఆఫీసర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి దాన కిషోర్ నియామకమయ్యారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ,హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కోకోకోలా గ్రీన్ ప్లాంట్‌ను ప్రారంభించనున్న ముఖ్య మంత్రి రేపు వెయ్యి కోట్ల కోకో కోలా గ్రీన్ ఫీల్డ్ ప్లాంటును సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. కోకో కోలా, థమ్స్‌అప్ లాంటి శీతల పానీయాలను ఉత్పత్తి చేసే హిందుస్థాన్ బివరేజెస్ సంస్థ బండ తిమ్మాపూర్ ఫుడ్ పార్కులో నిర్మించిన భారీ బాట్లింగ్ యూనిట్‌ను సోమవారం మధ్నాహ్నం 12 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబులు ప్రారంభించనున్నారు. దాదాపు రూ.1,000 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ గ్రీన్ ఫీల్డ్ బాట్లింగ్ ప్లాంట్ ఇటీవలే నిర్మాణం పూర్తి చేసుకుంది. ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేసే నాటికి 400 మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయి

# రెండున్నరేళ్లు : మెలిక పెట్టిన షిండే



**శాసనసభ / హైదరాబాద్:** మహారాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. రోజురోజుకూ అనూహ్య మలుపులు తిరుగుతున్నాయి. కొత్త ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపిక వ్యవహారంలో ఏక్‌నాథ్ షిండే తన మనసు మార్చుకోకపోవడం దీనికి ప్రధాన కారణం.స్వయంగా భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా జోక్యం చేసుకున్నా ఆయన మెత్తబడట్లేదు.సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన 145 సీట్ల సంఖ్యా బలం బీజేపీకి లేదు. 149 సీట్లల్లో పోటీ చేసి 132 చోట్ల గెలిచిందీ పార్టీ. షిండే వర్గం శివసేన 81 నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టగా 57 మంది గెలుపొందారు. అజిత్ వర్గానికి చెందిన ఎన్సీపీ మొత్తం 59 స్థానాల్లో పోటీ చేయగా 41 సీట్లు ఈ పార్టీ ఖాతాలో పడ్డాయి.ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే మిత్రపార్టీల మద్దతు తప్పనసరి కావడంతో ముఖ్యమంత్రి పదవి కోసం శివసేన భీష్మించింది. షిండేకు మరోసారి అవకాశం ఇవ్వాలని లేదా కనీసం 50:50 పవర్ షేర్ ఫార్ములాను అయినా అంగీకరించాలని ప్రతిపాదిస్తోంది. ఇప్పటివరకు షిండే సేన పెట్టిన ఏ ఒక్క డిమాండ్‌కు కూడా బీజేపీ తల ఊపలేదు. ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ వైపే మొగ్గు చూపుతోందా పార్టీ.ప్రస్తుతం ఏక్‌నాథ్ షిండే తన స్వగ్రామంలో ఉంటోన్నారు. మూడు రోజుల కిందటే అక్కడికి వెళ్లారు. సతారా జిల్లాలోని దరేటంబ్ ఆయన స్వగ్రామం. స్వల్పంగా అనారోగ్యం బారిన పడిన నేపథ్యంలో ఇక్కడే విశ్రాంతి తీసుకుంటోన్నారు. కొద్దిసేపటి కిందటే విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రెండున్నర సంవత్సరాల పాటు అవిశ్రాంతంగా పని చేశానని, ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని షిండే గుర్తు చేశారు. ఈరోజుక్కూడా ప్రజలు తనను వచ్చి కలుస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి అనే హోదాలో కాకుండా ఓ సామాన్యుడిలా పని చేశానని, అందుకే మహారాష్ట్ర ఓటర్లు మహాయుటి కూటమికి ఇంత భారీ మెజారిటీతో పట్టం కట్టారని అన్నారు.మహాయుటి మధ్య ఎలాంటి పొరపచ్చాలు లేవని షిండే తేల్చి చెప్పారు. దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్‌తో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, కొత్త ప్రభుత్వాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలి?,ప్రజల అభీష్టానికి అనుగుణంగా పరిపాలన ఎలా సాగించాలి?, హామీలను ఎలా అమలు పర్చాలనే విషయం మీద తమకు మంచి అవగాహన ఉందని ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.బీజేపీ ముఖ్యమంత్రి సారథ్యంలోనే మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందని ఇదివరకే తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు భరోసా ఇచ్చానని చెప్పారు. ఈ విషయంలో బీజేపీకి బేషరతు మద్దతు ఇస్తానని అన్నారు. ఈ విలేకరుల సమావేశం ముగిసిన అనంతరం షిండే ప్రత్యేక హెలికాప్టర్‌లో ముంబైకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సతారా జిల్లా పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు

# సోనియాగాంధీ కోసం గంటపాటు ఫోన్ కాల్‌లో వేచిచూశా..నజ్మా హెప్తుల్లా

అదేంటంటే..1999లో తాను ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపీయూ) అధ్యక్షురాలిగా ఎన్నికయ్యాన ని ఆ విషయం తెలియజేయడానికి అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి ఫోన్ చేశానని నజ్మా హెప్తుల్లా పేర్కొన్నారు. అయితే ఆమె సిబ్బంది ఒకరు తనతో మాట్లాడి "మేడం బిజీగా ఉన్నారు. లైన్‌లో ఉండండి" అని చెప్పారని, తాను గంటపాటు ఫోన్ లైన్‌లో ఉన్నా సోనియా గాంధీ తనతో మాట్లాడలేదని తెలిపారు.ఈ ఘటనతో తాను తీవ్ర నిరాశకు గురయ్యానని..మళ్లీ ఆ విషయం గురించి సోనియాతో ప్రస్తావించలేదని పేర్కొన్నారు. అయితే అంతకు ముందు ఐపీయూ ప్రెసిడెంట్ పదవికి తన పేరును సిఫార్సు చేసే ముందు ఆమె తనను అభినందనలు తెలిపారని గుర్తు చేసుకున్నారు.అదే సమయంలో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి ఫోన్ చేయగా ఆ విషయం విని ఆయన సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. భారత దేశానికి గౌరవం తెచ్చావని మెచ్చుకున్నారని తెలిపారు. 2000 సంవత్సరంలోనూ న్యూయార్క్‌లో జరిగిన "మిలీనియం కాన్ఫరెన్స్ ఆఫ్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్" కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా సోనియా గాంధీని ఆహ్వానించగా..తాను రాలేకపోతున్నానని చివరి నిమిషంలో కబురు చేశారని అన్నారు.కాంగ్రెస్ కోసం ఎంతో కృషి చేసిన తనలాంటి వారికి ఆ పార్టీ సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని..దాని వల్ల అగ్రనేతలు, పార్టీ శ్రేణుల మధ్య అభిప్రాయభేదాలు వచ్చాయన్నారు. పార్టీ పెద్దల సలహాలు, సూచనలను పట్టించుకునే వారు కాదని.. అందువల్లే ఎందరో రాజకీయ అనుభవజ్ఞులు కాంగ్రెస్‌ను వీడాల్సి వచ్చిందని రాసుకొచ్చారు. కానీ ఇందిరాగాంధీ హయాంలో పార్టీలోని ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రాధాన్యం ఉండేదని..ఆమే స్వయంగా ప్రజల్లోకి, పార్టీ నేతల్లోకి వచ్చి పరిస్థితులను తెలుసుకునేవారని గుర్తు చేసుకున్నారు.భారత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన నజ్మా హెప్తుల్లా ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ మనవరాలు. మొదట కాంగ్రెస్ నేతగా రాజకీయ జీవితం ప్రారంభించిన ఆమె 1980, 2016 మధ్య ఆరుసార్లు రాజ్యసభ సభ్యురాలిగా పని చేశారు. సోనియా గాంధీతో విభేదాలు రావడంతో 2004లో కాంగ్రెస్‌ను వీడి, భాజపాలో చేరారు. 2012లో భారతీయ జనతా పార్టీ (భాజపా) ఉపాధ్యక్షురాలిగా నామినేట్ అయ్యారు. 2014–2016 మధ్య కేంద్ర మంత్రిగా పనిచేసారు. మణిపూర్ గవర్నర్‌గా ఉన్నారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, మహిళల హక్కులు మొదలైన విషయాల గురించి పలు పుస్తకాలు రచించారు.

( మొదటి పేజీ తరువాయి )

# రాష్ట్ర ఆదాయం పెంచే సత్తా కాంగ్రెస్‌కు లేదు

హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను అమలు చేసే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదన్నారు. "రూ.7లక్షల కోట్ల అప్పు అని కాంగ్రెస్ నేతలు ఏడాదికాలంగా చెబుతున్నారు. ప్రభుత్వ అప్పులన్నీ బహిరంగ రహస్యమే.ఏటా అసెంబ్లీలో కాగ్ ప్రవేశపెట్టే నివేదికల్లో ఉంటాయి. నాడు సీఎల్పీగా ఉన్న భట్టి విక్రమార్కకు రాష్ట్ర అప్పుల గురించి తెలియదా? గత ఎన్నికలకు ముందే రైతుబంధు వేసేందుకు మేం సిద్ధమయ్యాం. కానీ, కాంగ్రెస్ అడ్డుకుంది" అని హరీశ్‌రావు అన్నారు. సంపూర్ణ రుణమాఫీతోపాటు వరంగల్ డిక్లరేషన్ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# 6 అబద్ధాలు, 66 మోసాలు.... కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై బీజేపీ చార్జిషీట్ విడుదల

"కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ: 6 అబద్ధాలు, 66 మోసాలు" పేరుతో ఈ చార్జిషీట్ రూపొందించారు.దీనిపై తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. 100 రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మాట తప్పారని కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ హామీని ఈ ఏడాది కాలంలో నెరవేర్చలేదని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని కిషన్ రెడ్డి తెలిపారు. ఏమీ చేయకుండానే, కాంగ్రెస్ జరుపుకుంటున్న విజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వ్యాఖ్యానించారు. విజయోత్సవాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడమేంటని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

# 'రైతు భరోసా'పై సీఎం రేవంత్ గుడ్‌న్యూస్ - సంక్రాంతి తర్వాత అన్నదాతల ఖాతాల్లోకి సొమ్ము

తెలంగాణకు భారీగా అప్పులు ఉన్నప్పటికీ రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. లక్షలాది మంది రైతులు శనివారం మహబూబ్‌నగర్ రైతు పండుగలో పాల్గొన్నారన్న ఆయన, మిగతా 9 ఏళ్లు కూడా అన్ని కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తామనే నమ్మకం కలిగిందన్నారు. ఇప్పటి వరకు 25లక్షల 35వేల మంది రైతులకు 21,000 కోట్ల రుణాలు మాఫీ చేశామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.7 లక్షల కోట్ల అప్పులపై.. ప్రతినెలా రూ.6,500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన నెలరోజులకే రూ.7,625 కోట్ల రైతుబంధు నిధులు చెల్లించామని సీఎం వెల్లడించారు. మాజీ ప్రధాని నెహ్రూ నుంచి.. నేటివరకు రైతులకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నది కాంగ్రెస్ పార్టీయేనని రేవంత్‌రెడ్డి తెలిపారు."రూ.2 లక్షల వరకు ఉన్న అందరికీ రుణమాఫీ పూర్తయ్యింది. ఖాతాల్లో పొరపాట్ల వల్ల ఆగిపోయిన వారికి శనివారం రుణమాఫీ చేశాం. ఏమైనా మానవ తప్పిదాలతో జరగకపోతే మళ్లీ సరిదిద్దుతాం. ఖాతాల్లో తప్పులు సరిదిద్దుకుని అధికారులకు చెప్తే రుణమాఫీ పూర్తవుతుంది. రేషన్‌కార్డు లేని వారికి కూడా రుణమాఫీ చేశాం. మొదట్లో బ్యాంకు అధికారులు రుణమాఫీపై సరైన సమాచారం ఇవ్వలేదు. బ్యాంకుల్లోని మొత్తం పాతబకాయిలు కలిపి రూ.30 వేల కోట్లుగా లెక్క చెప్పారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకం: మాలలంటే చిన్న చూపంటూ వివేక్

అలాంటి వారికి ఈ సభ చెంప పెట్టని అన్నారు. మనం ఐక్యంగా ఉంటేనే.. మనకు గౌరవం లభిస్తుందని మాలలను ఉద్దేశించి వివేక్ వ్యాఖ్యానించారు. మాలల సింహ గర్జన సభకు ఇంత జనం హాజరవుతారని ఎవరూ ఊహించలేదని సంతోషం వ్యక్తం చేశారు.కుల వివక్ష చూసే అంబేద్కర్ రాజ్యాంగంలో మనకు రిజర్వేషన్లు కల్పించారని.. కానీ, ఇవాళ ఆ రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్ర జరుగుతోందన్నారు వివేక్. ముందు క్రిమిలేయర్ అంటారు.. ఆ తర్వాత రిజర్వేషన్లు ఎత్తివేస్తారన్నారు. మాలలపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మాలలు అంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలన్నారు.గతంలో కేసీఆర్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తే.. ఎన్నో పదవులు ఇస్తామంటూ ఆఫర్లు వచ్చాయని.. వాటన్నింటినీ తృణప్రాయంగా విడిచిపెట్టానని వివేక్ చెప్పారు. మాలల కోసం పోరాటం చేస్తోన్న తనపై ఈడీ దాడులు చేసినా వెనక్కి తగ్గలేదన్నారు.మరోవైపు, కాంగ్రెస్ సీనియర్ నేత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ.. మాలల కోసం తన కుటుంబం ఎంతో కష్టపడిందన్నారు. మాల కులాన్ని కాపాడే బాధ్యత తమపై ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఈ ఏడాది ఆగస్టు 1న తప్పుడు తీర్పు ఇచ్చిందని.. ఆ తీర్పును వ్యతిరేకించేందుకు మాలలంతా ఇక్కడికి వచ్చారన్నారు వినోద్. తక్కువ సంఖ్యలో ఉన్న మాలలు ఎక్కువ దోచుకుతింటున్నారంటూ విమర్శిస్తున్నారని.. మాలలు ఎవరిదేం దోచుకున్నారని ప్రశ్నించారు.మాలల సింహగర్జన సభకు ఢిల్లీ నుంచి వచ్చిన పాశ్వాన్ మాట్లాడుతూ.. తెలంగాణ, ఏపీలోనే కాదు.. ఢిల్లీలో కూడా వర్గీకరణపై చర్చ జరగాలన్నారు. ఢిల్లీ వరకు మాలల పోరాటం చేరితే ప్రధాని మోడీ కుర్చీ కదలాలని పాశ్వాన్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై మాలలు ఉద్యమిస్తారని తేలిపోయిందన్నారు. పార్లమెంటులో మాలల గురించి చర్చ జరగాలన్నారు.

# కేంద్రంపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించి చర్యలు చేపడతారని భావించా కానీ తననే టార్గెట్ చేస్తారని, ఇలా దాడులు చేపిస్తారని అనుకోలేదని మండిపడ్డారు. శనివారం సాయంత్రం మాలవీయ నగర్ లో పాదయాత్ర చేసిన కేజ్రీవాల్ పై ఓ వ్యక్తి దాడికి ప్రయత్నించిన విషయం తెలిసిందే.చేతిలోని లిక్విడ్ ను కేజ్రీవాల్ పైకి విసిరాడు. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం పోలీసులు ఆ వ్యక్తిని విచారిస్తున్నారు. తాజాగా ఈ ఘటనను ప్రస్తావిస్తూ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాగా, వచ్చే ఏడాది జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో కానీ కూటమిలోని ఇతర పార్టీలతో కానీ ఆప్ కలిసి పోటీ చేసే అవకాశం ఉందా అని మీడియా ప్రశ్నించగా... అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఎవరితోనూ పొత్తు పెట్టుకోదని, ఆ దిశగా ఇప్పటి వరకు ఎలాంటి ప్రయత్నం తాము చేయలేదని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని వివరించారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ పై శనివారం జరిగిన దాడిని, దీనిపై ఆయన కేంద్రంపై చేసిన ఆరోపణలను బీజేపీ ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవ ఖండించారు. కేజ్రీవాల్ కు మాత్రమే ఇలాంటి ఘటనలు జరుగుతాయి ఎందుకని అంటూ ఢిల్లీ వాసులు ఆశ్చర్యానికి గురవుతున్నారని ఎద్దేవా చేశారు. మాలవీయ నగర్ లో కేజ్రీవాల్ పై జరిగిన లిక్విడ్ దాడి ఆప్ చేసిన స్టంట్ అని, ప్రజల్లో సింపతీ పొందేందుకు ఆ పార్టీ స్వయంగా ఈ ప్లాన్ చేసిందని సచ్ దేవ ఆరోపించారు. కేజ్రీవాల్ పై పోసింది నీళ్లే తప్ప ఆప్ నేతలు ఆరోపిస్తున్నట్లు స్పిరిట్ కాదని వివరించారు. ఈ విషయంపై పోలీసులు స్పష్టత ఇచ్చారని సచ్ దేవ గుర్తుచేశారు.

# కాంగ్రెస్ గ్యారంటీలపై బీజేపీ ఛార్జ్ షీట్




**శాసనసభ / హైదరాబాద్ :** కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం 'కాంగ్రెస్ గ్యారంటీల గారడీ'..6 గ్యారంటీలు.. 66 మోసాలు పేరుతో బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల చేసింది. 24/7 దగా.. ఇదీ తెలంగాణలో కాంగ్రెస్ ఏడాది పాలన.. అంటూ విమర్శించింది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.గత సంవత్సరం కాలంగా మార్పు పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్. తెలంగాణ రాష్ట్రంలో మార్పు రావాలి.. కాంగ్రెస్ కావాలి అనే నినాదంతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చి ఏడాది పూర్తి అయ్యింది. తెలంగాణ ప్రజలు గత సంవత్సరకాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంతో కంటే ఎక్కువ కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నారు అని కిషన్ రెడ్డి విమర్శించారు.పాలకులు మారిన పాలనా విధానం మారలేదు అన్నట్టు.. తెలంగాణ ప్రజలు మార్పు కోసం ఓటేశారు కానీ.. కాంగ్రెస్ గ్యారంటీల గారడీనీ ఏడాదిలోనే తెలుసుకున్నారు అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ మొత్తం కాంగ్రెస్ గ్యారంటీల గారడి.. 6 అబద్ధాలు.. 66 మోసాల పేరిట ప్రజలను బీజేపీ పార్టీ చైతన్యం చేయనుంది. గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ల పేరుతో మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో బీజేపి పార్టీ ఎండగడుతుంది అని కిషన్ రెడ్డి తెలిపారు.గత ఏడాది డిసెంబర్ 9న అందరికీ రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది కానీ.. ఏడాది గడిచినా రుణమాఫీ పూర్తి కాలేదని అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్.. ఇప్పటి వరకు ఒక్కసారి కూడా రైతు భరోసా ఇవ్వలేదని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందన్నారు. పదేళ్లపాటు నియంతృత్వపాలన, కుటుంబ పాలన, అవినీతి పాలన సాగిందని విమర్శించారు.నిరంకుశ, అవినీతి పాలనను పదేళ్ల తర్వాత ప్రజలు గద్దె దించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడాలేదని కిషన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని కత్రియ హోటల్ వేదికగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ ను విడుదల చేసే కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఆదిలాబాద్ ఎంపీ నగేశ్, బీజేపీ ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, రామారావు పాటిల్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాల్వాయి హరీశ్, పైడి రాకేష్ రెడ్డి, బీజేపీ నేతుల పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకం: మాలలంటే చిన్న చూపంటూ వివేక్

**శాసనసభ / హైదరాబాద్ :** మాలలు ఐక్యంగా ఉండి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన మాలల సింహగర్జన సభకు ఆ సామాజిక వర్గానికి చెందిన పలువురు ముఖ్య నేతలు హాజరై ప్రసంగించారు.రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన మాలలను ఉద్దేశించి వివేక్ ప్రసంగించారు.మాలలు కదిలితే ఏం జరుగుతుందో మనం చూపిద్దామని వివేక్ అన్నారు. అంబేద్కర్ మాల, మాదిగ అని ఆలోచించలేదని.. దళితులకు రిజర్వేషన్ ఇచ్చారన్నారు. కాకా కాలేజీలో ఎక్కడా మాల, మాదిగ అని తేడా ఉండదన్నారు. కాకా గుడిసెలు ఇచ్చినప్పుడు కూడా మాల, మాదిగ అని మాట్లాడలేదన్నారు వివేక్.రాజకీయ పార్టీల్లో మాలలంటే చిన్న చూపు ఉందన్నారు. అలాంటి వారికి ఈ సభ చెంప పెట్టని అన్నారు. మనం ఐక్యంగా ఉంటేనే.. మనకు గౌరవం లభిస్తుందని మాలలను ఉద్దేశించి వివేక్ వ్యాఖ్యానించారు. మాలల సింహ గర్జన సభకు ఇంత జనం హాజరవుతారని ఎవరూ ఊహించలేదని సంతోషం వ్యక్తం చేశారు.కుల వివక్ష



చూసే అంబేద్కర్ రాజ్యాంగంలో మనకు రిజర్వేషన్లు కల్పించారని.. కానీ, ఇవాళ ఆ రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్ర జరుగుతోందన్నారు వివేక్. ముందు క్రిమిలేయర్ అంటారు.. ఆ తర్వాత రిజర్వేషన్లు ఎత్తివేస్తారన్నారు. మాలలపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మాలలు అంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలన్నారు.గతంలో కేసీఆర్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తే.. ఎన్నో పదవులు ఇస్తామంటూ ఆపర్లు వచ్చాయని.. వాటన్నింటినీ తృణప్రాయంగా విడిచిపెట్టానని వివేక్ చెప్పారు. మాలల కోసం పోరాటం చేస్తోన్న తనపై ఈడీ దాడులు చేసినా వెనక్కి తగ్గలేదన్నారు.మరోవైపు, కాంగ్రెస్ సీనియర్ నేత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ.. మాలల కోసం తన కుటుంబం ఎంతో కష్టపడిందన్నారు. మాల కులాన్ని కాపాడే బాధ్యత తమపై ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఈ ఏడాది ఆగస్టు 1న తప్పుడు తీర్పు ఇచ్చిందని.. ఆ తీర్పును వ్యతిరేకించేందుకు మాలలంతా ఇక్కడికి వచ్చారన్నారు వినోద్. తక్కువ సంఖ్యలో ఉన్న మాలలు ఎక్కువ దోచుకుతింటు న్నారంటూ విమర్శిస్తున్నారని.. మాలలు ఎవరిదేం దోచుకున్నారని ప్రశ్నించారు.మాలల సింహగర్జన సభకు ఢిల్లీ నుంచి వచ్చిన పాశ్వాన్ మాట్లాడుతూ.. తెలంగాణ, ఏపీలోనే కాదు.. ఢిల్లీలో కూడా వర్గీకరణపై చర్చ జరగాలన్నారు. ఢిల్లీ వరకు మాలల పోరాటం చేరితే ప్రధాని మోడీ కుర్చీ కదలాలని పాశ్వాన్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై మాలలు ఉద్యమిస్తారని తేలిపోయిందన్నారు. పార్లమెంటులో మాలల గురించి చర్చ జరగాలన్నారు.

# శబరిమలకు వెళ్ళే అయ్యప్ప భక్తులు తప్పక తెలుసుకోవాల్సినవి ఇవే!

**శాసనసభ / హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాలలో మాలధారులు పెరిగిపోయారు. మండల మకరవిళక్కు సీజన్లో భాగంగా కేరళలోని శబరిమల ఆలయానికి భక్తులు పోటెత్తిన విషయం తెలిసిందే. ఇక మకర జ్యోతి దర్శనానికి వెళ్లడానికి అయ్యప్ప స్వాములు మాలధారణ చేశారు.ఎంతో నియమనిష్ఠలతో అయ్యప్పలు ఈ సీజన్లో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేస్తారు. అయితే చలికాలంలో కఠోరమైన అయ్యప్ప దీక్షను ఆచరించేవారు కొన్ని ఆరోగ్య చిట్కాలను పాటించాలి.ముఖ్యంగా శబరిమలకు వెళుతున్న భక్తులు అక్కడ ఎటువంటి అనారోగ్యం బారిన పడకుండా ఉండటం కోసం ట్రావెన్ కోర్ దేవస్థానం సూచించిన సూచనలను తూచా తప్పకుండా పాటించాలి. మాలధారణ చేసిన భక్తులు శబరి గిరులపై కొలువైన అయ్యప్ప స్వామి ఆలయానికి దర్శనానికి వెళుతున్న సమయంలో అనారోగ్య సమస్యలు ఏర్పడితే తక్షణం వైద్య సహాయం తీసుకోవాలి. భక్తుల కోసం శబరిమల ఆలయ మార్గంలో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఈ ఆరోగ్య కేంద్రాలలో



చికిత్స తీసుకోవాలి. అలాగే శబరిమల కు వెళుతున్న భక్తులు ఇతర అనారోగ్య సమస్యలకు సంబంధించిన మందులను మానివేయకూడదు. రెగ్యులర్ గా బీపీ, షుగర్ వంటి ఏదైనా అనారోగ్యానికి మందులు వాడితే వాటిని కంటిన్యూ చేయాలి. ఇక ఆహారాన్ని తీసుకునే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. మూత లేని ఆహారాన్ని తినకూడదు.ఇక అయ్యప్ప ఆలయానికి నడిచి వెళ్లే భక్తులు మాల ధారణ చేసిన సమయంలో కూడా నడకను అలవాటు చేసుకోవాలి. లేదంటే ఒకేసారి నడిచి వెళ్లాలంటే అసౌకర్యం కలుగుతుంది. తీర్థయాత్రకు వెళ్లడానికి ముందే నడకను, కొన్ని వ్యాయామాలను ప్రాక్టీస్ చేయాలి. ఫిట్నెస్ అంతగా లేనివారు కొండపైకి ఎక్కేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. అవసరమైన చోట ఆగి విశ్రాంతి తీసుకుని వెళ్లాలి. భోజనం చేసిన వెంటనే కొండపైకి ఎక్కడం చేయకూడదు.అయ్యప్ప స్వాముల కోసం నీలిమల, అపాచిమేడు, పంబ, సన్నిధానం ఆస్పత్రులలో గుండె సంబంధిత, వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయి. కనుక స్వాములు ఈ విషయాన్ని గుర్తించాలి. తీర్థయాత్ర చేసే సమయంలో సాధ్యమైనంత వరకు గోరువెచ్చని నీళ్లను మాత్రమే తాగాలి. శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప స్వాములు ఏదైనా వైద్య సహాయం కావాలంటే 04735203232 నెంబర్ కు కాల్ చేయాలి. ఈ జాగ్రత్తలు పాటించి అయ్యప్ప స్వాములు స్వామి దర్శనాన్ని చేసుకోవటంతో పాటు ఆరోగ్యంపైన కూడా ప్రత్యేకమైన దృష్టి సారించాలి.

# తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్ళే వారికి బిగ్ అలెర్ట్!

**శాసనసభ / హైదరాబాద్:** తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తులకు టీటీడీ బిగ్ అలర్ట్ ఇచ్చింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫెంగల్ తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాలలో వర్షాలు దంచి కొడుతున్నాయి. ఇక మరోవైపు తిరుమల తిరుపతి లోనూ భారీ వర్షాల కారణంగా భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు.

**తిరుమలలో వర్షాలు .. భక్తుల సాధారణ రద్దీ**

కలియుగ వైకుంఠమైన తిరుమలలో కురుస్తున్న వర్షాల కారణంగా రెండవ ఘాట్ రోడ్లో ఇప్పటికే కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో ఈ మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ఎప్పటికప్పుడు జెసిబి లతో బండరాళ్ళను తొలగిస్తున్నారు. ఇక మరోవైపు గోగర్భం డాం పూర్తిగా నిండిపోవడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇక వర్షం కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది.

**మెట్ల మార్గం తాత్కాలిక మూసివేత**

ఉచిత సర్వదర్శనానికి నాలుగు కంపార్ట్మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతుందని, 300 రూపాయల ప్రత్యేక దర్శనానికి నాలుగు నుంచి ఐదు గంటల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఇది ఇలా ఉంటే తిరుమలలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మెట్ల మార్గాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు టీటీడీ కీలక అలర్ట్ ఇచ్చింది.

**మెట్ల మార్గం తాత్కాలిక మూసివేత ఇందుకే**

స్వామివారి దర్శనం చేసుకోవాలనుకునే భక్తులు వర్షాలు కురుస్తున్న కారణంగా మెట్ల మార్గం ద్వారా రావడానికి వీలులేదని పేర్కొంది. వర్షాల నేపథ్యంలో మెట్ల మార్గాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించిన అధికారులు వర్షం కారణంగా అడవిలోని జంతువులు కొన్నిసార్లు మెట్ల మార్గం వైపుకు వస్తుంటాయని, దీని కారణంగా భక్తులకు అటు జంతువులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ప్రస్తుతం మెట్ల మార్గాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు పేర్కొన్నారు.

**తిరుమలకు వచ్చే భక్తులకు సూచన**



ఇక వర్షాలు తగ్గిన తర్వాత తిరిగి మెట్ల మార్గం గుండా భక్తులను అనుమతించనున్నారు. ఒకవైపు తుఫాను మరోవైపు చల్లని గాలుల కారణంగా తిరుమలకు వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ భక్తులకు అసౌకర్యం కలగకుండా టీటీడీ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను చేస్తోంది.అంతేకాదు ప్రస్తుత వర్షాల పరిస్థితిని తెలుసుకుని తగిన జాగ్రత్తలతో భక్తులు తిరుమలకు రావాలని కూడా టీటీడీ సూచించింది.

# సచివాలయల సిబ్బందికి ప్రభుత్వం షాక్ - తాజా ఆదేశాలు..!!




**శాసనసభ / హైదరాబాద్:** ఏపీ ప్రభుత్వ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వైసీపీ హయాంలో ఏర్పాటైన వార్డు, గ్రామ సచివాలయాల నిర్వహణ.. సిబ్బంది విషయంలో ప్రభుత్వం కొత్త కార్యాచరణ సిద్దం చేస్తోంది.గ్రామ సచివాలయాలను పంచాయితీలతో అనుసంధానం చేసే విధంగా కసరత్తు చేపట్టింది. అదే విధంగా సిబ్బంది విషయంలోనూ కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఆదేశాలు వార్డు, గ్రామ సచివాలయ ఉద్యోగులకు షాకింగ్ గా మారాయి.

**తాజా నిబంధనలు :** వార్డు, గ్రామ సచివాయాల సిబ్బందికి ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ప్రతీ నెలా ఒకటో తేదీన పెన్షన్ల పంపిణీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. తొలి రోజునే పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. కాగా, ఈ రోజు ఆదివారం కావటంతో నిన్న(శనివారం) రోజునే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా గతంలో వాలంటీర్లతో జరిగే పెన్షన్ల పంపిణీ కూటమి ప్రభుత్వం సచివాలయ సిబ్బందితో కొనసాగిస్తోంది. వేకువజాము నుంచే పెన్షన్లు పంపిణీ చేయాలని ఆదేశించింది.

**షోకాజ్ నోటీసులు :** అయితే, నిర్దేశించిన సమయం లోగా పెన్షన్ల పంపిణీ పూర్తి చేయలేదంటూ వార్డు,గ్రామ సచివాలయాల సిబ్బందికి షో కాజ్ నోటీసు లు జారీ అయ్యాయి. టార్గెట్ పూర్తి చేసినా తమకు నోటీసులు ఇవ్వటం పైన సచివాలయాల సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక సమస్యల కారణంగానే తాము లాగిన్ కాలేకపోయామని చెబుతున్నారు. అదే విధంగా సచివాలయాల సిబ్బంది హాజరు పైనా ప్రభుత్వం తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. ఇక నుంచి ప్రతీ సచివాలయంలో సిబ్బంది వారి అటెండెన్స్ మొబైల్ యాప్ లో సచివాలయానికి వచ్చిన సమయం, వెళ్లిన సమయం రెండూ నమోదు చేయాలని ఆదేశాలను జారీ చేసింది. ఒకే సారి ఎంటర్ చేసినా.. ఏకేసారి ఎంట్రీ ఉన్నాఆ రోజు ఉద్యోగి సెలవుగా పరిగణిస్తామంటూ సందేశా లు అందాయి.

**అనుసంధానం :** గతంలో ఉద్యోగులు సచివాలయానికి వచ్చినప్పుడు లేదా వెళ్లే సమయంలో ఒకసారి హాజరు తప్పనిసరి అనే ఆదేశాలు ఉండేవి. ఇప్పుడు ఆఫీస్ కు వచ్చినా, వెళ్లినా ఖచ్చితం గా హాజరు ఉండాల్సిందేననే స్పష్టం చేసారు. వాలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకోకపోవటంతో ప్రస్తుతం సచివాలయ సిబ్బంది పైన పని ఒత్తిడి పెరుగుతోంది. అదే విధంగా ఇక సచివాలయాల ను గ్రామాల్లో పంచాయితీలను అనుసంధానం చేయటం ఖాయంగా కనిపిస్తోంది. అవసరం మేర సిబ్బందిని సచివాలయ వ్యవస్థలో వినియోగించుకుంటూ.. మిగిలిన సిబ్బందిని ప్రభుత్వ శాఖల కు అటాచ్ చేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# స్మగ్లింగ్ డెన్‌గా కాకినాడ - బాస్ ఎవరు, తేలిందేంటి..!!

**శాసనసభ / అమరావతి :** ఏపీ రాజకీయాల్లో సీజ్ ది షిప్ కలకలం రేపుతోంది. కాకినాడలో పవన్ పర్యటన..బియ్యం అక్రమ రవాణా పైన చేసిన వ్యాఖ్యలు కూటమి పార్టీల్లో సంచలనంగా మారింది.బియ్యం మాఫియా పైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. పవన్ వ్యాఖ్యల పైన వైసీపీ నేతలు స్పందించారు. పవన్ ను అడ్డుకుంటుందెవరని ప్రశ్నించారు. దీనికి కౌంటర్ గా మంత్రి మనోహర్ కాకినాడ పోర్టుల్లో బియ్యం రవాణా లెక్కలను బయట పెట్టారు. పోర్టుకు సంబంధించి కీలక అంశాలను వెల్లడించారు.

**పవన్ రాకతోనే :** కాకినాడ పోర్టు నుంచి బియ్యం ఆఫ్రికన్ దేశాలకు ఎగుమతి వెనుక మాఫియా ఉందని పవన్ ఆరోపించారు. రవాణా చేస్తున్న షిప్ ను సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలు మాఫియా ను నియంత్రించటంలో విఫలమవుతున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేసారు. తననే కాకినాడ పోర్టుకు రాకుండా అడ్డుకున్నారని...రవాణా అవుతున్న షిప్ ను చూడనీయటం లేదంటూ ఆసక్తి కర కామెంట్స్ చేసారు. దీని పైన పవన్ ను అడ్డుకుంటుందెవంటూ వైసీపీ నేతలు ప్రశ్నించారు. మంత్రి మనోహర్ వైసీపీ నేతల వ్యాఖ్యల పైన స్పందించారు. రాష్ట్రంలోని పోర్టుల నుంచి బియ్యం ఏ విధంగా రవాణా అవుతుందో వివరించారు. ప్రజలకు జరుగుతున్నది తెలియచేసేలా పవన్ ప్రయత్నించారని చెప్పుకొచ్చారు. షిప్ వద్దకు తమను వెళ్లనీయలేదని వెల్లడించారు.

**పక్కదారి పట్టించారు :** పవన్ కళ్యాణ్ పర్యటనలో ఎన్నో అంశాలు వెలుగులోకి వచ్చాయని, దేశ భద్రతకు భంగం కలిగించేలా అక్కడ స్మగ్లింగ్ జరుగుతుందని మనోహర్ వివరించారు. 51,427 మెట్రిక్ టన్నుల బియ్యం కాకినాడలో తనిఖీల్లో పట్టుకున్నామన్నారు. 13 కంపెనీలపై కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. దీంతో వారు కోర్టుకు వెళ్లి బియ్యం విడుదలకు ఆదేశాలు తెచ్చారని.. వారి నుంచి 43.50 కిలోల చొప్పున ధర కట్టి బియ్యం వెనక్కి



ఇచ్చామని చెప్పారు. కాగా, అసలు కాకినాడలో అసలు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొందన్నారు. కిలో పది రూపాయల చొప్పున ప్రజల నుంచి రేషన్ బియ్యం కొని స్మగ్లింగ్‌కు పంపుతున్నారని అన్నారు. కాకినాడ పోర్ట్ నుంచి బియ్యం ఎగుమతి బాగా జరిగిందని చెప్పుకొచ్చారు.

**పోర్టు నుంచి స్మగ్లింగ్ :** వైసీపీ హయాంలో అరవిందో నుంచి పోర్ట్ లాక్కుని మరీ బియ్యం ఎగుమతి చేశారని ఆరోపించారు. 23,51,218 కృష్ణపట్నం, 38,2000 మెట్రిక్ టన్నులు విశాఖ నుంచి పంపారని.. కాకినాడ పోర్ట్ నుంచి కోటి 30,18, 400 మెట్రిక్ టన్నుల బియ్యం.. అంటే సుమారు 48,537 కోట్ల రూపాయ ల విలువ చేసే బియ్యం ఎగుమతి చేశారని వివరించారు. దీని వెనుక ఎవరున్నారో బయటకు లాగుతున్నామని చెప్పారు. ప్రశ్నించారు. కార్పొరేట్ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కెవి రావు కుటుంబాన్ని బెదిరించి 41శాతం వాటా రాయించుకున్నారని, పోర్ట్‌ను పూర్తి గా లాక్కున్నారని ఆరోపించారు. కాకినాడను స్మగ్లింగ్ డెన్ గా మార్చింది ఎవరని.. డాన్ ఎవరో తెలియాలని వ్యాఖ్యా నించారు. రాష్ట్రంలో రేషన్ అక్రమాలు అరి కట్టేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# ఏపీలో కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు.. తెలంగాణలో ఎప్పుడంటే..!



**శాసనసభ / అమరావతి :** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం లక్షలాది మంది ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అవుతున్నా.. ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వకపోవడంపై పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత సంవత్సరం ప్రజా పాలన భాగంగా రేషన్ కార్డులకు దరఖాస్తులు తీసుకున్నారు. కానీ ఇప్పటి వరకు ఇందుకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. మంత్రులు అప్పుడప్పుడు కొత్త రేషన్ కార్డుల ప్రకటన చేస్తున్నారు. తప్పా.. కార్డులు ఎప్పుడు ఇస్తారు అనేది ఇంత వరకు ప్రకటించలేదు.దీంతో చాలా మంది రేషన్ కార్డు లేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీలో అలసత్వంగా ఉండడంతో చాలా మంది రేషన్ కార్డులు లేక ఇబ్బంది పడ్డారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డులు వస్తాయని ఎదురు చూస్తున్న వారికి నిరీక్షణే మిగిలింది. కానీ ఏపీలో మాత్రం ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలల్లోనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడానికి నిర్ణయించారు.డిసెంబర్ 2 నుంచి 28వ తేదీ వరకు కొత్త రేషన్ కార్డులు దరఖాస్తులకు చేసుకోవడానికి అవకాశం కల్పించనుంది. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులను గ్రామ, వార్డు సచివాలయాల్లో సంబంధిత అధికారులు స్వీకరించనున్నారు. మార్పులు, చేర్పులు చేసిన కార్డులు, కొత్త కార్డులన్నింటినీ సంక్రాంతి పండుగ సందర్భంగా లబ్ధిదారులకు అందించనున్నారు.

TELANGANA SHASANA SABHA
TELTEL/2016/68867
తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 02 డిసెంబర్ - 2024 | 5పేజీ

# గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

## నిరుపేదల పక్షపాతి గాంధీజీ ఫౌండేషన్ ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం

- గాంధీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోడి శ్రీనివాస్ దంపతులు గాంధీజీ ఫౌండేషన్ వారి పన్నెండవ నెల సరుకుల పంపిణీ
- ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం
- డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు.





**చండూర్ డిసెంబర్ 1 (శాసనసభ న్యూస్) :** రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు ఈ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఆదివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు పన్నెండవ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోడి అరుణలు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనంది స్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కృషి

-గురుకుల లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి
-ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలపై కృషి
ఎంపీడీవో నరేందర్ రెడ్డి





**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 01) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాల న ఘనంగా నిర్వహించాలని ఆదేశాలు జారీచేసింది. ఆదివారం యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు "పునరుత్పాదక ఇందన వనరులు" అనే అంశంపై మండల స్థాయిలో వ్యాసరచన పోటీ నీ తెలంగాణ మోడల్ స్కూల్, గునుగల్ లో నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో విద్య అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ బడులలో విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని హాస్టల్ ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని విశిష్టతను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ లావణ్య, ఎంఈఓ పాండురంగారెడ్డి, ఉపాధ్యాయులు, స్వరాజ్యం , రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏబిసిడి వర్గీకరణ కై మాదిగలు చైతన్యం





## ఊరూరా గ్రామ కమిటీ లు, సమావేశాలు
## యాచారంలో ఉద్యోగస్తుల సమావేశం

**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 01) :** ఇబ్రహీంపట్నంలో డిసెంబర్ 10న ఏ బి సి డి వర్గీకరణకై జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు బోడ కృష్ణ, బండిమీద కృష్ణ, బోడ ముత్యాలు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలో నంది వనపర్తి గ్రామంలో గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మాదిగలను చైతన్యం కోసం ఊరూరా తిరుగుతూ ఏబిసిడి వర్గీకరణ పై అవగాహన కనిపిస్తున్నారు. యువతి యువకులు విద్యార్థులు నిరుద్యోగులు మందకృష్ణ చేస్తున్న పోరాటంలో ప్రతి కులస్తుడు ఈ ఉద్యమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. యాచారం మండల కేంద్రంలో డి ఎస్ ఆర్ గార్డెన్లో మాదిగ ఉద్యోగస్తులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని మాలలు చేస్తున్న కుట్రను బట్టబయలు చేయాలని విమర్శ చేశారు. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# తుమ్మలపల్లి గ్రామం గ్రంథాలయంను సందర్శించిన - ప్రిన్సిపల్



**చండూర్ డిసెంబర్ 1 (శాసనసభ న్యూస్) :** చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఈ మధ్యకాలంలో ఉద్యోగస్తులు కలిసి డిఎస్పీ చేతుల మీదుగా సావిత్రిబాయి పూలే గ్రంథాలయం ను ప్రారంభించిన విషయం అందరికీ తెలిసినదే అయితే ఆ గ్రంథాలయానికి ఊరి నిరుద్యోగులు, విద్యావంతులు విద్యార్థులే కాకుండా వేరే గ్రామాల వారు, చండూరు మండల ఉపాధ్యాయులు అధికారులు ఎవరో ఒకరు ప్రతిరోజు గ్రంథాలని సందర్శిస్తూనే ఉన్నారు. అందులో భాగంగా నేడు హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ నరసింహ సందర్శించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ నరసింహ మాట్లాడుతూ గొప్ప గొప్ప పుస్తకాలను వెతికి మరి తీసుకువచ్చి, బుక్ షాప్ లో లేనటువంటి పుస్తకాలు కూడా ఈ తుమ్మలపల్లి సావిత్రిబాయి పూలే గ్రంథాలయంలో ఉన్నాయని అన్నారు. ఈ గ్రామం చుట్టూ ప్రక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని, పేద విద్యార్థులు వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఈ గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ గ్రంథాలయంలో ఒక్కొక్క పుస్తకం ఒక్కొక్క ఆణిముత్యం లాంటిదని, కందుకూరి వీరేశలింగం "చినిగిన చొక్కైన తొడుక్కో కానీ ఒక్క మంచి పుస్తకం కొన్నుకో " అని గుర్తు చేశారు. ఆసక్తికల వారు వచ్చి ఈ గ్రంథాలయాన్ని సందర్శించి జ్ఞానాన్ని పొందాలని కోరారు. ఈ గ్రామం లో గ్రంథాలయం ఏర్పాటు చేసిన ఉద్యోగస్తులను అభినందించారు. సందర్శించిన వారిలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కాలేజ్ లెక్చరర్ శివకోటి, గ్రామ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మంచాల్ మండల్ రుగ్వేద అప్పర్ ప్రైమరీ స్కూల్ లో విద్యార్థినుల ప్రతిభ



**మంచాల శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 1 :** కరాటే 23 స్టేట్ లెవెల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024 లో మంచల్ మండల్ విద్యర్థులు పాల్గొని విజయం సాధించారు. గెలుపొందిన వారికి బహుమతు లు అందజేశారు. గెలుపొందినవారు శ్రావణి, షర్మిల వర్షిని, నవనీత, సౌజన్య, ప్రిన్సిపల్ ఏన్. భానుచందర్, ఉపాధ్యాయులు ఎన్ . రజిని, రమ్య, కె. జ్యోతి, కరాటే గ్రాండ్ మాస్టర్ మంకాల అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక సమావేశం



**చండూర్ డిసెంబర్ 1 (శాసనసభ న్యూస్) :** ఆదివారం రోజు నల్లగొండ పట్టణ నూతన సగర సంఘం కమిటీని సగర సంఘం అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సాగర్, ప్రధాన కార్యదర్శి బలుగూరికరుణాకర్ సాగర్, కోశాధికారి కొలుగురి ప్రవీణ్ సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్ళేట్ల మారయ్య సాగర్, ప్రచార కార్యదర్శి సందుపట్ల లక్ష్మణ్ సాగర్ ఆధ్వర్యంలో నూతన సగర సంఘం పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణ సగర సంఘం అధ్యక్షులుగా రాసాల నరేందర్ సాగర్ ప్రధాన కార్యదర్శిగా నేర్లకంటి రాములు సాగర్ కోశాధికారిగా రాసాల ఆంజనేయులు సాగర్, మహిళా అధ్యక్షురాలుగా గొల్లూరి మంగమ్మ సాగర్, ప్రధాన కార్యదర్శిగా గొల్లూరి కృష్ణవేణి సాగర్, కోశాధికారిగా రాసాల రాధిక సాగర్, ఉపాధ్యక్షు రాలుగా బూరుగుపల్లి హేమలత సాగర్, సంయుక్త కార్యదర్శిగా రాసాల శైలజ సాగర్, యువజన సంఘం అధ్యక్షుడుగా రాసాల యాదయ్య సాగర్, ప్రధాన కార్యదర్శిగా రాసాల యోగేష్ సాగర్, కోశాధికారిగా కొలుగురి రమాకాంత్ సాగర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గంట కృష్ణయ్య సాగర్, మాజీ ప్రధాన కార్యదర్శి ఆలేటి శివ ప్రసాద్ సాగర్, మాజీ కోశాధికారి నేర్లకంటి దయాసాగర్, మాజీ మహిళా అధ్యక్షురాలు నేర్లకంటి వసంత సాగర్, ఉంగరాల సైదులు సాగర్, నేర్లకంటి సుధాకర్ సాగర్, గొల్లూరి వెంకటేశ్వర్లు సాగర్, శేఖర్ సాగర్, గొల్లూరి పుల్లయ్య సాగర్, యాదయ్య సాగర్, నర్సింహా సాగర్, శ్రీను సాగర్, కల్లేట్ల లింగయ్య సాగర్, నేర్లకంటి సత్తయ్య సాగర్, పెండెం వెంకటేష్ సాగర్, గంట సరిత సాగర్, ధనలక్ష్మి సాగర్, ఉంగరాల అనిత సాగర్, దుంపల నాగమ్మ, ఉంగరాల వెంకన్న, పెద్దఎత్తున సగర సంఘం నాయకులు, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు

# శ్రీ శ్రీ శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం లో రుద్రాభిషేకం వేడుకలు





**చండూర్ డిసెంబర్ 1 (శాసనసభ న్యూస్) :** కార్తీక అమావాస్య సందర్భంగా చండూరు పట్టణములో శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ భజన మండలి, హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో గ్రామ సంకీర్తన చేస్తూ.. గ్రామదేవతలకు కొబ్బరికాయల మొక్కు తీర్చుకోవడం జరిగింది. అనంతరం శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం లో రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య , గౌరవ అధ్యక్షులు పులిపాటి ప్రసన్న, ఉభయ దేవాలయాలట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, పులిపాటి గోపయ్య, తిరందాసు గోపాల్, ఆనందపు వీరయ్య, ఎలే మారయ్య, కర్నాటి మారయ్య, ఎలె గణేష్, ముషం గణేష్, కటకం రమేష్, గంజి బిక్షం, అచ్చాలు, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మూడావత్ రవి గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.



**శాసనసభ న్యూస్ కొండమల్లేపల్లి డిసెంబర్ 1 :** కొండమల్లెపల్లి మండల పరిధిలోని చింతచెట్టు తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ మాజీ వార్డు సభ్యులు మూడావత్ రవి గారు మరణించిన విషయం తెలుసుకొని నేడు హైద్రాబాద్ లోని ఇంజాపూర్ కామన్ హాస్పిటల్ వద్ద మూడావత్ రవి గారి భౌతిక కాయాన్ని నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.వారితో పాటు నేనావత్ సైదా నాయక్, శంకర్,విజయ్,సూర్య ,మూడావత్ రవి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జాతీయ సర్పంచ్ అవార్డు అందుకున్న తక్కళ్లపల్లి మాజీ సర్పంచ్ ముద్దం సత్తమ్మ మారయ్య గౌడ్

**చింతపల్లి ,శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 1 :** హైదరాబాద్ లో జాతీయ బహుజన సాహిత్య అకాడమీ అంతర్జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవార్డును తక్కలపల్లి మాజీ సర్పంచ్ ముద్దం సత్తమ్మ మారయ్య గౌడ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. గ్రామంలో సర్పంచ్ గా ఎన్నికైనప్పటినుండి వారి కుమారుడు ముద్దం రవీందర్ గౌడ్ సహకారం తీసుకొని గ్రామంలో చేసిన సేవా కార్యక్రమాలు, సర్పంచిగా ఎన్నికైనప్పటినుండి వచ్చిన 5 సంవత్సరాల గౌరవ వేతనాన్ని గ్రామ మౌలిక సదుపాయాల కోసం స్వచ్ఛందంగా వాడినందుకు,పాఠశాలకు, దేవాలయాల నిర్మాణాలకు తను స్తోమత మేరకు సహాయ సహకారాలు అందించినందుకు అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవన నిర్మాణం చేపట్టి గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, ఎల్ఈడి లైట్లు, పల్లె ప్రకృతి వనం,స్మశాన వాటిక, బృహత్ పల్లె ప్రకృతి వనం, నర్సరీ, న్యూట్రిషన్ పార్క్ మరియు ప్రభుత్వం చేపట్టిన ప్రతి పని చేసినందుకు గ్రామస్తులు తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ప్రతి పనిని ఎంతో చిత్తశుద్ధితో చేయడం జరిగింది అలాగే గ్రామస్తుల సహకారం తీసుకొని దేవాలయాల ముందు సిసి నిర్మాణాలు, దైవ కార్యక్రమాలు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినందుకుగాను బహుజన సాహిత్య అకాడమీ వారు తను చేసిన సేవలను గుర్తించి ఈ జాతీయ పురస్కారాన్ని ఆదివారం నాడు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, గ్రామ పెద్దలు పోతగోని రామస్వామి గౌడ్, కాంగ్రెస్ యువజన నాయకులు శిరసవాడ జగన్, అకాడమీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలను సందర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 1 :** బిఆర్ఎస్ పార్టీ గురుకుల బాటలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని శేరిగూడ, ఇబ్రహీంపట్నంలోని సాంఘిక సంక్షేమ గురుకులాన్నీ సందర్శించిన .ఫైవ్ మెస్ కమిటీ చైర్మన్ .డాక్టర్ .ఆర్ఎస్ .ప్రవీణ్ కుమార్. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఆహారం, విద్య, మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ .పి కృపేష్, బిఆర్ఎస్ . మహిళా అధ్యక్షురాలు .మాధవి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాలల సింహగర్జనకు బయలుదేరిన చింతపల్లి మండల నాయకులు

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 1 :** చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుండి సికింద్రాబాద్ పేరడ్ గ్రౌండ్స్ లో జరిగే మాలల సింహగర్జనకు వాహనాలలో భారీగా మాల కులస్తులు తరళి వెళ్లారు. అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వాహనాలలో బయలుదేరి వెళ్లడం జరిగిందని, రాష్ట్ర కన్వీనర్ నల్లవెల్లి సంజీవ, చింతపల్లి మండల కన్వీనర్ గాదరి జంగయ్య, మండల కో కన్వీనర్ గంటెల ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా గాదరి జంగయ్య మాట్లాడుతూ జనాభా ప్రకారం మాలలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దేశంలో కుల వివక్ష పదేండ్ల సంధి నడుస్తోందన్నారు. చదువుల్లో విధుల్లో సమాన అవకాశాలు కల్పించడం లేదని, బాబాసాహెబ్ అంబేద్కర్ దళితులకు ఫ్రీడం కోసం పాటుపడ్డారని అన్నారు. కుల వ్యవస్థకు గురవుతున్న వారంతా హెూమోజీన్ అని ఆర్టికల్ 341 చెబుతోందన్నారు. క్రిమిలేయర్ తీసుకురావాలని చూస్తున్నారని, ముందు ముందు రిజర్వేషన్లు తొలగించే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మాలలకు వ్యతిరేకంగా మాట్లాడే రాజకీయ పార్టీలకు, నాయకులకు జరగబోయే సభ హెచ్చరిక అవుతుందన్నారు. రాజకీయ పార్టీల్లో మాలలపట్ల చిన్నచూపు ఉందని గాదరి జంగయ్య పేర్కొన్నారు.

# బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల పోరుబాట



**చండూర్ డిసెంబర్ 1 (శాసనసభ న్యూస్) :** కేటీఆర్ ఆదేశానుసారం బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా గురుకుల పోరుబాట లో భాగంగా ఆదివారం రోజు నల్గొండ జిల్లా ఇంచార్జ్ బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కదరి స్వామి యాదవ్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మర బోయిన నాగార్జున, రాష్ట్ర కార్యదర్శి కట్ట శ్రీను నల్గొండ జిల్లా లో పర్యటించడం జరిగింది.తదనంతరం బి సి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల పాఠశాలలో సందర్శించి అక్కడ ఉన్న సమస్యలపైన విద్యార్థులను అడిగి తెలుసుకొని అలాగే తల్లి తండ్రులతో మాట్లాడి అక్కడ విద్యార్థులు ఏదురుకుంటున్న సమస్యలపైన నిరంతరం పోరాడుతము అని వారికి బి ఆర్ ఎస్ వి అండగా ఉంటుందని బరోసా ఇచ్చరు.అదేవిధంగా గత పదకొండు నెలలుగా గుడ్డు, పౌష్టిక ఆహారం అందట్లేదని పెంచిన కాస్మోటిక్, డైట్ ఛార్జీలు రావడం లేదని, చలి కాలంలో రావాల్సిన దుప్పట్లు, వేడి నీరు రావడం లేదని, బి ఆర్ ఎస్ వి దృష్టికి విద్యార్థులు తీసుకురావడం జరిగింది. ఈ నివేదికను మా నాయకుడైన కేటీఆర్ నియమించిన ఆర్ ఎస్ పి కమిటీ కి నివేదిక అందజేసి సమస్యలను తీర్చే విధంగా చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి జి రావి కిరణ్, బి ఆర్ ఎస్ వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్, ఓ యు కార్యదర్శి మితున్ ప్రసాద్, బి ఆర్ ఎస్ వి మునుగోడు ప్రధాన కార్యదర్శి బంగారు రావి,ఉపాధ్యక్షులు పనస లింగస్వామి, ఓ.యు. కల్లూరు సాయి, బుతరాజు మురళి. తదితులున్నారు.

# ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

### - మండల విద్యాధికారి నీరుడు అంజయ్య.

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 1 :** పాఠశాల విద్య ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు తేది.01.12.2024 నుండి ౦ 9.12.2024 వరకు నిర్వహించే కార్యక్రమములో భాగంగా చింతపల్లి మండలంలోని పలు పాఠశాలలో వ్యాసరచన పోటీలు, మధ్యాహ్నం భోజనం, మిఠాయిల పంపిణీ నిర్వహించుటకు జిల్లా విద్యాధికారి బిక్షపతి ఉత్తర్వులు జారీ చేశారని, చింతపల్లి మండల విద్యాధికారి నీరుడు అంజయ్య అన్నారు.సంచాలకులు, పాఠశాల విద్య, ఎక్స్ అఫిషియో రాష్ట్రపథక సంచాలకులు, సమగ్ర శిక్ష, తెలంగాణ, హైదరాబాద్ విషయానుసారము ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసారని అందులో భాగంగా తేది.01.12.2024 న చింతపల్లి మండలంలోని పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మధ్యాహ్నం భోజనం అనంతరం, గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ మండలంలో 1 వ తేదీన 6వ తరగతి నుండి 10వ, తరగతి విద్యార్థినీ విద్యార్థులకు మండల పరిధిలో మండల విద్యాధికారి ఎంపిక చేసిన పాఠశాల నందు "రెన్యువబుల్ ఎనర్జీ సోర్సెస్" అంశము పైన వ్యాసరచన పోటీలు 9వ తేదీ వరకు నిర్వహించాలన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో 1వ బహుమతి ఆర్. గాయత్రి 8వ తరగతి కేజీబీవీ చింతపల్లి, 2వ బహుమతి ఎస్. లిఖిత శ్రీ ఎనిమిదవ తరగతి జడ్పిహెచ్ఎస్ చింతపల్లి, మూడో బహుమతి కె. చరణ్ 9 వ తరగతి జెడ్పిహెచ్ఎస్ వీటి నగర్. విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వాసవి, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, సి అర్ పి కానుగుల. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వీధుల్లో మార్మోగిన హరే కృష్ణ హరే కృష్ణ

### - ఘనంగా జహీరాబాద్ నగరంలో సంకీర్తన.





**జహీరాబాద్, శాసన సభ న్యూస్ డిసెంబర్ 1 :** జహీరాబాద్ మునిసిపల్ పరిధిలో ఘనంగా నగర సంకీర్తన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించుకున్నారు. మున్సిపల్ పరిధిలో గల బాగారెడ్డిపల్లి కాలనీలో ప్రతి ఆదివారం హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే అంటూ నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా జరుపుకుంటు న్నారు. 127వ ఆదివారం నగర సంకీర్తన కార్యక్రమం జహీరాబాద్ మునిసిపల్ పరిధిలో ఘనంగా జరుపుకున్నారు సనాతన ధర్మం పాటిస్తూ భారీ ఎత్తున ప్రజలు మహిళలు పాల్గొని కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులు సైతం నగర సంకీర్తనలలో పాల్గొని హరే రామ హరే కృష్ణ హరే కృష్ణ హరే రామ అంటూ ఉల్లాసంగా నగర సంకీర్తన కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్ కుమార్ ,రతన్ మెడికల్, ప్రభుత్వ ఉద్యోగి రఘు, జానకిరామ్, హౌసింగ్ బోర్డ్ శ్రీనివాస్ రెడ్డి, రిపోర్టర్ జానారెడ్డి, సంజీవరెడ్డి, ఓం ప్రకాష్ మహేంద్ర కాలనీ, మోహన్ రెడ్డి, సురేష్ ,నరేష్, వెంకట్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విజయవాడ జాతీయ సమ్మేళనంలో కడారి పెద్దిరాజు

### - పెద్దిరాజుకు ఘనంగా సన్మానం, ప్రశాంతశాపత్రం.

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 1 :** పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో విజయవాడ తెలుగు పోయెట్రీ శత కవుల సమ్మేళనంలో చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామానికి చెందిన యువకవి, రచయిత కడారి పెద్దిరాజ్ యాదవ్. మొగ్గలు ప్రక్రియలో తెలంగాణ గోండు ముద్దుబిడ్డ కొమురం భీమ్ పై కవిత గానం చేసినందుకు ఆంధ్రప్రదేశ్ జానపద అకాడమీ తొలి అధ్యక్షులు పొల్లూరి హరికృష్ణ, ఆంధ్రప్రదేశ్ అమరావతి పౌండేషన్ అధ్యక్షులు బెల్లంకొండ విజయలక్ష్మి, విజయవాడ బుక్ పెస్టివల్ సొసైటీ సభాధ్యక్షులు బోనం గణేష్ ,సమన్వయ కర్తలు యాళ్ళ ఉమామహేశ్వరి, నందివాడ చిన్నాదేవి, జాతీయ స్థాయి కవులు కవయిత్రులు సన్మానం చేసి జ్ఞాపిక ప్రశంసా పత్రం అందజేశారు. అనతికాలంలోనే తనకలం నుండి జాలువారిన కవితలతో కడారి యువకవిగా రాణిస్తూ రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో కవి సమ్మేళనలల్లో కవితగానం చేస్తూ తెలుగు ప్రముఖ కవుల రచయితల మన్ననలు పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న మిత్రులు,శ్రేయోభిలాషులు కడారి పెద్దిరాజ్ యాదవ్ కు అభినందనలు తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**చండూర్ డిసెంబర్ 1 (శాసనసభ న్యూస్) :** మునుగోడు మండలంలోని కొరటికల్ లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేతుల మీదుగా కొరటికల్ గ్రామానికి చెందిన ఓర్సు సురేష్ కు రూ. 39000/-, ఓరుగంటి యాదయ్య కు రూ. 24000/-, రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మందుల బీరప్ప, గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి, మందుల, అంజయ్య అరెకంటి పాపయ్య వల్లూరి యాదయ్య, బొల్లం యాదగిరి, ఎల్లంకి రమేష్, కరెళ్ళ యాదగిరి, ఆయుతగొని నగేష్, అద్దంకి రామలింగం, బొద్దుపల్లి వెంకన్న, నరసింహ, సైదులు, రామారావు,ధనుంజయ, ప్రవీణ్, రమేష్ , భిక్షం, సీపీఐ నాయకులు దయాకర్ , పాండు, తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 1 :** రాష్ట్ర ప్రభుత్వం పేదలను దృష్టిలో ఉంచుకొని తెల్ల కార్డు కలిగిన వారందరికీ పిడిఎఫ్ బియ్యం పంపిణీ చేస్తుంది. కొందరు దళారులు పేదల నుండి ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యాన్ని తక్కువ ధరకు కొని సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామ శివారులో రోడ్డు పైన పోలీసులు వాహన తనిఖీలు చేయుచుండగా , ఒక మారుతి కారు టి ఎస్ 28J 8709లో అక్రమంగా 10 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న జెనిగల మహేష్ తండ్రి పర్వతాలు, వయసు 35 నివాసం ఎక్వాయిపల్లి గ్రామం, కడ్తాల్ మండలం, రంగారెడ్డి జిల్లా అనే వ్యక్తిని పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్సై బి యాదయ్య తెలిపారు.

## ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్

**రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 1 :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను ప్రారంభించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధిని కనపరుస్తూ ముందుకు సాగుతున్నదని ప్రతిపేదవానికి సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతుల తోపాటు,నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి, ఇబ్రహీంపట్నం రెవిన్యూ డివిజన్ అధికారితో పాటు మండల, మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## మంచాల గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

**మంచాల, శాసనసభ ప్రతినిధి డిసెంబర్ 1 :** మంచాల గ్రామంలోని మంచాల సూపర్ స్టార్స్ ఆర్గనైజర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల మాజీ ఎంపిటిసి సభ్యులు ఎద్మ నరేందర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఇలాంటి శారీరక ఎదుగుదల తోడ్పడే క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ ముందుకు సాగాలని,ఈ సంద ర్భంగా యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పుల సురేష్, శ్రీశైలం యాదవ్, శివ మాధవ యాదవ్, గ్రామస్తులు వినయ్, రాజేష్, యాదగిరి, మహేష్, క్రీడాకారులు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.

**జహీరాబాద్,శాసన సభన్యూస్ డిసెంబర్1 :** జహీరాబాద్ నియోజకవర్గం జరా సంఘం మండల పరిధిలోగల బిడకన్నె గ్రామ శివారు లో వెలసిన శ్రీ వీరభద్రేశ్వర స్వామికి పూజలు అమావాస్య రోజు పూజలు ఘనంగా చేశారు. అడవిలో వెలసిన శ్రీ వీరభద్రేశ్వర స్వామి పూజల కోసం ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ప్రతి పౌర్ణమి ప్రతి అమావాస్య రోజు వేలాది సంఖ్యలో భక్తులు వీరభద్రేశ్వర స్వామిని దర్శించుకుంటారు. బెండి చంద్రశేఖర్ జహీరాబాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో జహీరాబాద్ మునిసిపల్ శానిటైజర్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, నరసింహారెడ్డి కవేలి, పట్లోళ్ల బిచ్చప్ప, వీరన్న పటేల్, బసవరాజు, నాగరాజు, వీరన్న, సాయి రెడ్డి, తదితర గ్రామాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొని వీరభద్రేశ్వర స్వామి సేవలలో పాల్గొన్నారు.

# నవంబర్ జీఎస్టీ వసూళ్లు ₹1.82 లక్షల కోట్లు



దేశంలో వస్తు,సేవల పన్ను వసూళ్లు మరోసారి గణనీయ స్థాయిలో నమోదయ్యాయి. నవంబర్ మాసంలో రూ.1.82లక్షల కోట్లు వసూలయ్యాయి.ఇందులో సీజీఎస్టీ రూపంలో రూ.34,141 కోట్లు, ఎస్‌జీఎస్టీ రూపంలో రూ.42,047 కోట్లు, ఐజీఎస్టీ రూపంలో రూ.91,828 కోట్లు సమకూరాయి. సెస్సుల రూపంలో మరో రూ.13,253కోట్లు వచ్చాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తెలిపింది. దేశీయ లావాదేవీలతో అధిక మొత్తంలో రెవెన్యూ సమకూరినట్లు పేర్కొంది.గతేడాది నవంబర్‌తో (రూ.1.68 లక్షల కోట్లు) పోలిస్తే జీఎస్టీ వసూళ్లలో 8.5శాతం పెరగడం గమనార్హం. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ వసూళ్లు రూ.1.60 లక్షల కోట్ల మార్కును దాటడం ఇది ఏడోసారి. ఈ ఏడాది అక్టోబర్‌లో రూ.1.87 లక్షల కోట్ల జీఎస్‌టీ వసూళ్లు 9శాతం వార్షిక వృద్ధితో రెండో అత్యుత్తమ వసూళ్లు కాగా.. 2024 ఏప్రిల్‌లో అత్యధికంగా రూ.2.10 లక్షల కోట్లు వసూళ్లు వచ్చాయి.

# శీతాకాలంలో వేడి నీటితో తల స్నానం చేస్తున్నారా?



ప్రతి ఒక్కరి అందంలో జుట్టు కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతి ఒక్కరూ తమ జుట్టు పొడవుగా, ఒత్తుగా, దృఢంగా ఉండాలని కోరుకుంటారు. కానీ అనారోగ్యకరమైన జీవనశైలి, ఒత్తిడి, దుమ్ము, కాలుష్యం జుట్టు మీద ఎక్కువ ప్రభావం చూపుతాయి.జుట్టు రాలడం, చుండ్రు, దురద, జుట్టు పల్చబడడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇక, చలికాలంలో ఈ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అయితే.. శీతాకాలంలో తగ్గుతున్న ఉష్ణోగ్రతల కారణంగా.. వేడి నీటితో తల స్నానం చేస్తుంటారు. అలా చేస్తే జుట్టుకు ఏం జరుగుతుందో తెలుసుకుందాం..వేడిగా ఉండే నీటితో తలస్నానం చేయడం మంచిది కాదంటున్నారు నిపుణులు. "ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కాస్మెటిక్ డెర్మటాలజీ"లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. వేడినీటితో తలస్నానం చేయడం వల్ల జుట్టు నుంచి తేమ తొలగిపోతుందని, అలాగే సహజ నూనెలు కూడా తగ్గుతాయని కనుగొన్నారు. ఈ పరిశోధనలో చైనాలోని బీజింగ్‌లోని చైనా మెడికల్ యూనివర్శిటీ ఆఫ్ పెకింగ్‌కి చెందిన డాక్టర్ యాంగ్ పాల్గొన్నారు. వేడి నీరు జుట్టు కుదుళ్లలో ఉన్న సహజ నూనెలను తొలగిస్తుందని, దీని కారణంగా జుట్టు పొడిబారి పెళుసుగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే.. వేడి నీరు స్కాల్ప్ ను పొడిగా చేస్తుందని.. తద్వారా దురద, చుండ్రు వంటి సమస్యలకు దారితీస్తుందని చెబుతున్నారు. అంతే కాకుండా.. జుట్టు మూలాలను కూడా బలహీనపరుస్తుందని.. ఫలితంగా జుట్టు చిట్లిపోయి, రాలిపోతుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి మరీ వేడి నీటితో కాకుండా.. గోరువెచ్చని నీటితో తలస్నానం చేయడం మంచిదని సూచిస్తున్నారు.

### కూరగాయలు మాత్రమే కాదు..

# కోడిగుడ్డు రేటూ పెరుగుతోంది!



గత కొన్ని నెలలుగా కూరగాయలు ధరలు మండిపోతున్న విషయం తెలిసిందే. కిలో టమాటా ధర రూ.35-40గా కొనసాగుతోంది. మిగతా కూరగాయలు రూ.30-50గా ఉన్నాయి. ఇది చాలదన్నట్టు మరోవైపు కోడిగుడ్డు రేటూ రోజురోజుకూ పెరిగిపోతోంది.హెూల్ సేల్ మార్కెట్‌లో ఒక్కో కోడిగుడ్డు ధర రూ.5.90గా ఉండగా.. రిటైల్ మార్కెట్‌లో దాదాపుగా రూ.7గా పలుకుతోంది. ప్రస్తుతం డజను గుడ్ల ధర రూ.80గా ఉంది. దాంతో కోడిగుడ్డు కొనాలన్నా సామాన్య ప్రజలు ఆలోచించాల్సి వస్తోంది.గత జనవరిలో ఒక్కో కోడిగుడ్డు ధర రూ.7లు పలికింది. అయితే ఏప్రిల్ నెలలో రూ.3 తగ్గి.. రూ.4 నుంచి రూ.4.50కి చేరింది. మే నెలలోకాస్త పెరిగి రూ.5 నుంచి రూ.5.50 పలికింది. జూన్, జులై నెలల్లో పెరుగుతూ.. ఆగస్టు వచ్చే సరికి రూ.6 నుంచి రూ.6.50కు చేరుకుంది. ఇటీవలి రోజుల్లో కాస్త తగ్గిన గుడ్డు ధర మళ్లీ పెరిగింది. ఇప్పుడు ఒక్కో కోడిగుడ్డు రూ.7లకు చేరి.. సామాన్యులకు చుక్కలు చూపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ డజన్ కోడిగుడ్లు రూ.80-84గా పలుకుతోంది.రానున్న రోజుల్లో కోడిగుడ్డు ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు అంటున్నాయి. సాధరణంగా చలికాలంలో గుడ్డు వినియోగం పెరుగుతుంది. అదే సమయంలో క్రిస్మస్, న్యూ ఇయర్ సందర్భంగా కేకుల తయారీకి పెద్దఎత్తున గుడ్లను వినియోగిస్తుంటారు.దాంతో రేట్లు మరింత పెరిగే అవకాశం ఉంది. మరోవైపు కోళ్ల దాణా రేట్లు, రవాణా ఖర్చులు కూడా గుడ్ల ధరలపై ప్రభావం చూపిస్తాయి.

# ఫ్రెంచ్ ఫ్రైస్ ఆర్డర్ చేస్తే, చికెన్ బర్గర్‌కి బిల్లు..

## రూ.2 కోట్లు చెల్లించాలని పిటిషన్..

ప్రముఖ రెస్టారెంట్ మెక్‌డొనాల్డ్స్ తనకు రూ. 2 కోట్లు చెల్లించాలని ఓ వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. ఫ్రెంచ్ ఫ్రైస్ ఆర్డర్ చేస్తే చికెన్ బర్గర్ కోసం బిల్ చేసిన తర్వాత తనకు మానసిక క్షోభ కలిగిందని ఆరోపిస్తూ బెంగళూర్‌కి చెందిన కస్టమర్ దావా వేశారు.శాఖహారి అయిన వ్యక్తికి చికెన్ బర్గర్ ఇవ్వడంపై ఈ వివాదం నెలకొంది.33 ఏళ్ల బెంగళూర్‌లోని ఉల్సూర్ నివాసి, రెస్టారెంట్ బిల్లింగ్ సమయంలో సమస్య ఏర్పడి వేరే ఆర్డర్ అతడికి వెళ్లింది. తాను శాకాహారినని, తాను ఆర్డర్ చేసిన ఫ్రెంచ్ ఫ్రైస్‌కి బదులుగా చికెన్ బర్గర్‌కి బిల్ చేయడంపై "మానసిక బాధ" అనుభవించానని, తనకు రూ. 2 కోట్ల నష్టపరిహారం ఇవ్వాలని దావా వేశాడు. లిడో మాల్‌లోని మెక్‌డొనాల్డ్స్ అవుట్‌లెట్‌లో ఈ సంఘటన జరిగింది. ఫిర్యాదుదారు, అతడి మేనల్లుడు వెజ్ ఐటెమ్ అయిన ఫ్రెంచ్ ఫ్రైస్ ఆర్డర్ చేశాడు. అయితే, బిల్లులో పొరపాటున మెక్‌ఫ్రైడ్ చికెన్ బర్గర్ వచ్చింది. లోపాన్ని గమనించిన తర్వాత కస్టమర్‌కి రెస్టారెంట్ క్షమాపణలు చెప్పింది. అసౌకర్యానికి పరిహారంగా రూ. 100 అందించారు. దీంతో సంతృప్తి చెందన సదరు వ్యక్తి తనకు మెక్డొనాల్డ్స్ అధికారికంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీస్ ఫిర్యాదుతో పాటు బెంగళూరు అర్బన్ %××% అదనపు డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రిడ్రెసల్ కమిషన్‌లో కేసు నమోదు చేయబడింది.తన



ఫిర్యాదులో ఆ వ్యక్తి రెస్టారెంట్ సర్వీస్ లోపం గురించి ఆరోపించారు. భారీ మొత్తాన్ని పరిహారంగా కోరాడు. మెక్‌డొనాల్డ్ పొరపాటు అనుకోకుండా జరిగిందని వాదించింది. వెంటనే సరిదిద్దామని, క్షమాపణ, ఆర్డర్ వాపస్ పెట్టామని చెప్పారు. ఇది పనికిమాలిన కేసు అని, పరిహారం పొందేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు ఆరోపించింది. సాక్ష్యాధారాలు పరిశీలించిన తర్వాత..కస్టమర్ తన శాకాహార ఆర్డర్ అందుకున్నాడని,బిల్లింగ్ లోపంతో అతడి ఆహారం తారుమారైందని,ఇది అతడి ఆహార ప్రాధాన్యతని దెబ్బతీయ లేదని,ఇది సేవాలోపం,చిన్న పొరపాటుగా జరిగిందని,కోట్ల పరిహారం డిమాండ్ చేయడం సమర్థనీయం కాదని తీర్పు చెప్పింది.

# వంటకు అల్యూమినియం పాత్రలు వాడుతున్నారా? చాలా డేంజర్!

మట్టి పాత్రలో ఎప్పుడో మన అమ్మమ్మలు ఇంకా చెప్పాలంటే వాళ్ల అమ్మలు కాలంలో వంటచేశావారంట అని చెప్పుకొనే రోజులు వచ్చేశాయి. మట్టి పాత్రలో వండుకోవలసిన కర్మ మాకేమిటి అంటున్నారు.అయితే అదంతా మట్టి పాత్రలు గొప్ప తనం తెలియకే? నాన్ స్టిక్ స్టెయన్ లెస్ స్టీలు అల్యూమినియం పాత్రలు వాడటం ద్వారా ఆరోగ్య సమస్యలు తప్పవు. ముఖ్యంగా అల్యూమినియం పాత్రలు మరీ డేంజర్. ఎందుకంటే..యాసిడ్స్ కలిగిన పదార్థాలు, అంటే టమాటాలు, అలాగే పుల్లని పదార్థాలు కోసం అల్యూమినియం పాత్రలను వాడినపుడు చర్య జరిపి.. వీటి నుంచి ఎక్కువ శాతం అల్యూమినియం పదార్థాలలో కలిసే ప్రమాదం ఉంటుంది. పరిశోధనల ప్రకారం తెలిసింది ఏంటంటే.. ఒకవేళ మనం ఇంట్లో అల్యూమినియం వస్తువులను వాడాల్సి వచ్చినపుడు కూడా వాటిలో ఎక్కువ సమయం పులుపు, యాసిడ్ కలిగిన పదార్థాలు నిల్వ ఉంచకుండాను, ఎక్కువ సమయం వేడి చేయకుండా వాడుకోవాలి. అయితే కూరలు క్రోమియమ్, లెడ్, కాడ్మియమ్, నికిల్ వంటి మిగిలిన వస్తువులలో కంటె అల్యూమినియంలో ఉడికించేటప్పుడు మూడింతలు ఎక్కువ కరిగి పదార్థాలతో కలిసే అవకాశం ఉంటుందని పరిశోధకులు చెప్తున్నారు.అల్యూమినియం పాత్రల్లో వంట చేయటం వల్ల, బ్రెయిన్‌లోని క్రోమాటిక్ నెట్ వర్క్ పైన ప్రభావం పడి ,



బ్రెయిన్ సెల్స్ డామేజ్ అయ్యే అవకాశం ఉందని వైద్య పరిశోధనల్లో రుజువైంది. అల్యూమినియం చేసే హాని నుంచి బయటపడాలంటే ఎనొడైజ్డ్ అల్యూమినియం పాత్రలను వాడుకోవాలి. ఈ ఎనొడైజ్డ్ మెటల్‌తో తయారు చేసిన పాత్రలు, పాన్‌లు కూడా త్వరగా వేడెక్కడమే కాక, మన్నిక కూడా ఎక్కువకాలం ఉంటుంది. దానితో పాటు గీతలు పడకుండా, శుభ్రం చేసుకునేందుకు కూడా సులువుగా ఉంటాయి. ఈ ఎనొడైజ్డ్ అల్యూమినియం పాత్రలలో పదార్థాలు వండటం వల్ల అల్యూమినియం పదార్థాలలో కలిసే ప్రమాదం అంతగా లేదని పరిశోధకులు చెప్తున్నారు. ఈ క్రమంలోనే బాగా బాయిల్ చేసి వండే ఏ వంటకాన్నైనా అల్యూమినియం పాత్రల్ని వాడకపోవటమే మంచిదంటున్నారు.

# ఈ నెలలో వీరికే రాజభోగాలు, సంపదలని తేల్చేసిన మూడు గ్రహాలు



డిసెంబర్ మాసంలో ముఖ్యమైన గ్రహాలు తమ తమ రాశులను మార్చుకుంటున్నాయి. ముఖ్యంగా శుక్రుడు, బుధుడు, సూర్యుడు తమ రాశిని మార్చుకుంటున్నారు. శుక్రుడు ఏకంగా రెండుసార్లు రాశిని మార్చుకోవడం పలు రాశుల వారికి సంపదలను కలుగజేస్తుంది.ఇక ఈ మూడు ముఖ్య గ్రహాల సంచారం కారణంగా అదృష్ట రాశుల వారు ఎవరు అనేది అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.

### డిసెంబర్ మాసంలో గ్రహాల సంచారం

డిసెంబర్ రెండవ తేదీన శుక్రుడు మకర రాశిలోకి ప్రవేశిస్తున్నాడు. ఆపై డిసెంబర్ 28వ తేదీన శుక్రుడు కుంభరాశిలో సంచారం చేయబోతున్నాడు. ఇక డిసెంబర్ 15వ తేదీన సూర్యుడు ధనస్సు రాశిలోకి ప్రవేశిస్తున్నాడు. డిసెంబర్ 15వ తేదీన బుధుడు వృశ్చిక రాశిలోకి సంచారం చేయబోతున్నాడు. ఈ మూడు గ్రహాల సంచారం మూడు రాశుల వారికి లబ్ధిని చేకూరుస్తున్నాయి.

**వృషభ రాశి :** డిసెంబర్ నెలలో శుక్రుడు బుధుడు రవి గ్రహాల సంచారం కారణంగా వృషభ రాశి వారికి అదృష్టం కలిసి వస్తుంది. ఈ నెల అంతా వీరికి శుభప్రదంగా ఉంటుంది. వృషభ రాశి జాతకులకు ఏ పని చేసిన అదృష్టం కలిసి వస్తుంది. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. కుటుంబ జీవితం సంతోషంగా ఉంటుంది. వ్యాపారంలో భారీ లాభాలు వస్తాయి. వ్యాపారాలను అభివృద్ధి చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. ఇది వృషభ రాశి వారికి మంచి కాలం.

**సింహరాశి :** మూడు గ్రహాల సంచారం కారణంగా సింహరాశి జాతకులకు అనుకూలంగా ఉంటుంది. ఈ సమయంలో సింహ రాశి వారికి భారీగా ధనం వస్తుంది. మీరు డబ్బును రెట్టింపు చేయడానికి ఆస్కారం ఉంటుంది. పెట్టుబడులు పెట్టాలని చూసే వారికి అనుకూలమైన సమయం. ఈ రాశి జాతకుల వర్తక వ్యాపారాలు బాగా పురోగతి సాధిస్తాయి. వ్యాపారులకు ఇది మంచి కాలం. ఇది మీకు మరియు మీ జీవిత భాగస్వామికి మధ్య సంబంధాలను మెరుగుపరుస్తుంది.

**మకర రాశి :** మూడు గ్రహాలు తమ రాశిని మార్చుకోవడం వల్ల మకర రాశి వారికి భారీగా లాభాలు వస్తాయి . మకర రాశి జాతకుల వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితం బాగుంటుంది, శ్రమకు తగిన ప్రతిఫలం ఉంటుంది. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వర్తక వ్యాపారాలు చేసేవారు పురోగతిని సాధిస్తారు డబ్బు ఆదా చేసుకుంటారు. ఇది పెట్టుబడులు పెట్టేందుకు కూడా అనుకూలమైన సమయం .కొత్త ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేసే వారి ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇది అన్ని విధాలుగా మకర రాశి జాతకులకు అదృష్ట సమయం.

# రోజూ 'మెంతి టీ'ని తాగండి.. ఆ సమస్యలకు చెక్ పెట్టండి..!



రోజూ ఉదయం టీ తాగడం అందరికీ అలవాటే. అయితే.. పోషకాలు అధికంగా ఉండే మెంతి టీని తాగినట్లైతే మీ ఆరోగ్యానికి చాలా మంచిది. మెంతుల్లో ఎక్కువగా మెగ్నీషియం ఉంటుంది.యామోజెనిన్, క్లోరిన్, కాల్షియం, కాపర్, పొటాషియం, ఐరన్, జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మెంతి టీ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో.. జీర్ణక్రియకు సహాయం చేయడం.. రక్తంలో చక్కెర, బరువు నిర్వహణలో సహాయపడుతుంది. మెంతి టీని మెంతి మొక్కలో ఉండే గింజల నుండి తయారు చేస్తారు. మెంతి టీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను ఏంటో తెలుసుకుందాం.. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ విటమిన్ అండ్ న్యూట్రిషనల్ రీసెర్చ్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం.. మెంతులు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో,గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ విత్తనాల నుండి తయారైన మెంతి టీ జీర్ణక్రియకు సహాయపడుతుంది. బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. నిర్విషీకరణను ప్రోత్సహిస్తుంది.

**బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది**

బరువు తగ్గడానికి మెంతి టీ ఒక గొప్ప ఎంపిక. మెంతి టీ తాగడం వల్ల శరీరంలో కూరుకుపోయిన కొవ్వును కూడా కరిగిస్తుంది. మీ జీవక్రియను పెంచుతుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

**చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది**

మెంతి టీ మీ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులో ఆరోగ్యవంతమైన చర్మానికి మేలు చేసే యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇది మొటిమలను తగ్గించడానికి, మీ చర్మ ఛాయను మెరుగుపరచడానికి, చర్మం వృద్ధాప్యాన్ని ఆలస్యం చేయడానికి సహాయపడుతుంది. మెంతి టీ మీ చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**జీర్ణక్రియకు మంచిది**

మెంతి టీ మీ కడుపు ఆరోగ్యాన్ని, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది వాపు, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఫైటోథెరపీ రీసెర్చ్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, మెంతి టీ మీ ఇన్సులిన్‌ను మెరుగుపరుస్తుంది. దీంతో.. చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది.

# బట్టతలతో ఇబ్బందులా? ఈ నూనె 4 చుక్కలు


## వేసి ప్రతిరోజూ మసాజ్ చేస్తే చాలు



అందమైన జుట్టు మనిషి వ్యక్తిత్వానికి చాలా మంచిదని భావిస్తారు. ప్రతిఒక్కరు జుట్టు ఆరోగ్యంగా పెరగాలని కోరుకుం టారు. అయితే, ఈ రోజుల్లో జుట్టుకు సరైన జాగ్రత్తలు తీసుకోక పోవడం,రసాయనాలు, కాలుష్యంతో కూడిన జుట్టు సంరక్షణను కోట్లాది మంది ప్రజలు సమస్యను ఎదుర్కొంటున్నారు.ఇందులో కొందరి సమస్య చాలా తీవ్రమైనదిగా మారి చివరకు బట్టతల అంచుకు చేరుకుంటుంది.జుట్టు రాలకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి, ప్రజలు ఖరీదైన ఉత్పత్తులతో పాటు చికిత్స కోసం చాలా ఖర్చు చేస్తారు. కానీ ఫలితం సంతృప్తికరంగా ఉండడం లేదు. జుట్టు రాలడం వల్ల ప్రజలు ఒత్తిడికి గురవుతారు.ఇకపోతే, జుట్టు రాలడానికి కారణాలు ఒత్తిడి, పోషకాహార లోపం, హార్మోన్ల అసమతుల్యత ఇంకా జుట్టు సంరక్షణ లేకపోవడం. టెన్షన్ నేరుగా జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది సకాలంలో తీసుకోకపోతే, జుట్టు రాలడం ప్రారంభమవుతుంది.ఆహారంలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు లేకపోవడం వల్ల కూడా జుట్టు రాలడం సమస్య కావచ్చు.దీనితో పాటు,శరీరంలోని హార్మోన్ల అసమతుల్యతకు సంబంధించిన ఇంకా థైరాయిడ్ సమస్యల వల్ల కూడా జుట్టు రాలడం జరుగుతుంది.ఓ చర్మ సంబంధిత వైద్యుడి ప్రకారం, రోజ్మేరీ ఆయిల్ జుట్టు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ఇది స్కాల్ప్ రక్త ప్రసరణను పెంచడానికి పనిచేస్తుంది. ఇది కొత్త జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది.

అయితే, రోజ్‌మేరీ ఆయిల్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటుంది. కాబట్టి దానిని వేరే నూనెతో కలిపి వాడాలి. క్యారియర్ ఆయిల్ కోసం కొబ్బరి లేదా ఆముదం ఉపయోగించవచ్చు. జుట్టు కోసం, ఎటువంటి రసాయనాలు లేని రోజ్మేరీ నూనెను ఉపయోగించాలి. మీ జుట్టుకు తగినట్లుగా క్యారియర్ ఆయిల్ తీసుకొని అందులో నాలుగు చుక్కల రోజ్మేరీ ఆయిల్ వేయండి. ఈ మిశ్రమంతో తలకు బాగా మసాజ్ చేయండి. ఈ రెమెడీని కొంత కాలం పాటు క్రమం తప్పకుండా చేయాలి.ఈ రెమెడీ హెయిర్ ఫాల్ సమస్యను త్వరితగతిన తొలగిస్తుంది. అంతేకాదండోయ్.. కొత్త జుట్టు తలపై పెరగడం ప్రారంభమవుతుంది.రోజ్మేరీ ఆయిల్ జుట్టు కుదుళ్లను తిరిగి సక్రియం చేస్తుంది. ఇది జుట్టు పెరుగుదలను ప్రారంభించడంలో బాగా సహాయపడుతుంది. ఈ నూనె వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. ఇది స్కాల్ప్ ప్రాంతంలో రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది జుట్టు మూలాలను బలపరుస్తుంది. దాంతో జుట్టు పెరుగుదలను మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే విటమిన్లు, మినరల్స్ జుట్టును బలపరిచే మూలాలకు పోషణను అందిస్తాయి. రోజ్మేరీ నూనెలో యాంటీ ఫంగల్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి చుండ్రును తగ్గించడంలో సహాయపడతాయి. రోజ్‌మేరీ ఆయిల్‌తో జుట్టు రాలే సమస్యను తగ్గించి, జుట్టుకు బలం చేకూరుతుంది. దీని రెగ్యులర్ వాడకంతో జుట్టు వేగంగా పెరుగుతుంది.

# రుచి, ఆరోగ్యకరమైన అల్పాహారం తినాలనుకుంటున్నారా..? ఇవి ట్రై చేయండి



అందరూ ఉదయం లేవగానే బ్రేక్ ఫాస్ట్ చేయడం అలవాటు. అయితే.. తినే దానిలో రుచి, శుభ్రంగా లేకపోతే తినడం కష్టంగా ఉంటుంది. అయితే.. బ్రేక్ ఫాస్ట్ చేసేవారికి పోషకాలతో కూడిన ఓట్స్ సూపర్ ఫుడ్.ఈ రోజుల్లో చాలా మంది బ్రేక్ ఫాస్ట్‌లో తింటున్నారు. మనకు లభించే ఆరోగ్యకరమైన ధాన్యాలలో ఓట్స్ ఒకటి. గ్లూటెన్ రహితంగా ఉండటమే కాకుండా.. ఇందులో అనేక విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా.. రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేస్తుంది. గుండె జబ్బులను నివారిస్తుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనాన్ని కలిగిస్తుంది.. రక్తపోటును తొలగిస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది.అందుకే ఓట్స్ అల్పాహారం కోసం ఒక అద్భుతమైన ఎంపిక. ఓట్స్ తింటే చాలా సమయం పాటు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఉదయం పూట ఓట్స్ స్మూతీని తయారు చేయడం అనేది పోషకాహారాన్ని కలిగి ఉండటానికి చాలా సులభమైన, ఉత్తమమైన మార్గం. స్మూతీస్‌లో చక్కెరను వేయకుండా చేసుకోవాలి. బదులుగా ఖర్జూరం లేదా బెల్లం ఉపయోగించండి. అంతేకాకుండా.. కాలానుగుణ పండ్లు, కూరగాయలను వేసుకోండి. తద్వారా అది మరింత పోషకమైనవిగా మారతాయి. ఓట్స్‌ను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం స్మూతీని తయారు చేయడం ద్వారా.. స్మూతీ ఆకృతి మృదువుగా, క్రీమీగా మారుతుంది. ఓట్స్‌ను ఇలా తయారు చేసుకుని తినడం వల్ల మీ ఆరోగ్యం హెల్తీగా ఉంటుంది. ఓట్స్ ను రకరకాలుగా తయారు చేసుకుని తినవచ్చు.. ఇంతకు ఎలాంటి రకాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..

శాసనసభ

సోమవారం 02 డిసెంబర్ - 2024

## ఒకే ఫ్రేములో రెండు సింహాలు!!



లో వచ్చిన ది లయన్ కింగ్ ఎంతటి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తాజాగా ఆ చిత్రానికి సిక్వెల్ ముఫాసా: ది లయన్ కింగ్ 20 డిసెంబర్ 2024న విడుదలకు సిద్ధంగా ఉంది, సూపర్ స్టార్ మహేష్ బాబు ముఫాసాకు వాయిస్ ఓవర్ అందిస్తున్నాడు.మహేశ్ తో పాటు టాలీవుడ్ హాస్య బ్రహ్మ బ్రహ్మానందం పుంబాగా, అలీ టిమోన్‌గా తిరిగి వస్తున్నాడు. ఆగస్టు 26న తెలుగు ట్రైలర్‌ను విడుదల చేయగా తాజాగా మరో ప్రెస్ మీట్ నిర్వహించి మరో కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు.నిజానికి హాలీవుడ్ ప్రొడక్షన్ కంపెనీ డిస్నీ ప్రతిష్మాత్మక నిర్మిస్తున్న ప్రాజెక్టుల్లో 'ముఫాసా: ది లయన్ కింగ్' కూడా ఒకటి. ట్రైలర్‌లో 'ముఫాసా' పాత్రకి మహేష్ బాబు డబ్బింగ్ చెప్పడం అందరినీ ఆకర్షిస్తుంది. అద్భుతమైన విజువల్స్‌కి మహేష్ డైలాగ్స్ తోడవ్వడంతో ట్రైలర్ అద్భుతంగా అనిపించింది. నిజానికి మహేష్ చెప్పిన డైలాగులు ట్రైలర్‌లో హైలెట్ అయ్యాయి. అలాగే ముఫాసా సోదరుడు టాకా అనే పాత్రకు సత్యదేవ్ వాయిస్ ఇస్తున్నారు. ఇక ఈ సినిమా హిందీ వెర్షన్‌లో ముఫాసా పాత్రకి షారుక్ ఖాన్ వాయిస్ ఇస్తుండగా ముఫాసా చిన్నప్పటి పాత్రకి షారుక్ తనయుడు అబ్రం వాయిస్ ఓవర్ ఇచ్చాడు.

## 'హరికథ' లో చామంతిగా దివి



డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ హరికథ – సంభవామి యుగే యుగే అనే కొత్త వెబ్ సిరీస్‌ను ప్రారంభించనుంది. ఇది హాట్‌స్టార్ స్పెషల్స్ బ్యానర్‌పై ప్రసారం చేయబడుతుంది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టిజి విశ్వప్రసాద్ నిర్మించిన హరికథకు మాగీ దర్శకత్వం వహించారు. ఈ సిరీస్ లో దివి, పూజిత పొన్నాడ, రాజేంద్ర ప్రసాద్, శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియ కొట్టం, ఉషశ్రీ మరియు ఇతరలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సిరీస్ భగవద్గీతలోని కృష్ణ భగవానుడి బోధనల నుండి ప్రేరణ పొందింది. అక్కడ అతను అధర్మం ద్వారా బెదిరించినప్పుడల్లా ధర్మాన్ని పునరుద్ధరించడానికి పునర్జన్మ చేస్తానని పేర్కొన్నాడు.ఈ కథ ఒక ప్రత్యేకమైన కథనాన్ని అన్వేషిస్తుంది. ఇక్కడ ఒక రహస్య వ్యక్తి, విష్ణువు యొక్క వివిధ అవతారాలను కలిగి ఉన్నాడు, ఒక గ్రామంలో నేరస్థులను శిక్షిస్తాడు. రాజేంద్ర ప్రసాద్ నాటకాలలో దేవుణ్ణి చిత్రీకరించే రంగస్థల నటుడి పాత్రను పోషిస్తుండగా, శ్రీరామ్ దర్యాప్తు పోలీసు అధికారి పాత్రను పోషిస్తాడు. హరికథ ట్రైలర్ దాని ఆకర్షణీయమైన ఆవరణ, క్రైమ్ థ్రిల్లర్ అంశాలను పౌరాణికంతో కలపడం కోసం దృష్టిని ఆకర్షించింది.



## ప్రముఖ నటి శోభిత మృతి.. తన ఫ్లాట్‌లోనే విగతజీవిగా



ప్రముఖ కన్నడ బుల్లితెర నటి శోభిత శివన్న మృతి చెందారు. పలు కన్నడ సీరియల్స్‌లో నటించిన శోభిత ఈరోజు (డిసెంబర్ 1) కన్నుమూశారు. ఇతర భాషా సీరియల్స్‌లో నటించిన శోభిత పెళ్లి తర్వాత హైదరాబాద్‌లో స్థిరపడ్డారు.సకలేష్‌పూర్‌కు చెందిన శోభిత శివన్నకు మొదటి నుంచి నటనపై ఆసక్తిగా ఉండేది. వచ్చిన అవకాశాలన్నింటిని సద్వినియోగం చేసుకుంటూ బుల్లితెరపై తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది. ముఖ్యంగా కన్నడ సీరియల్ బ్రహ్మగంతు నిన్నిందాలేలో నటించిన శోభిత ఇతర భాషల్లోని సీరియల్స్‌లో కూడా నటించింది.కన్నడ చిత్ర పరిశ్రమలోకి కూడా అడుగుపెట్టిన శోభిత శివన్న వందన అటెంప్ట్ టు మర్డర్, జాక్‌పాట్ చిత్రాల్లో నటించింది. అంతే కాకుండా లక్ష్మీ బారమ్మ సీరియల్ ఫేమ్ చందూగౌడతో శతభిషే సినిమాలో కూడా నటించింది.గత ఏడాది మే 22, 2023న పెళ్లి చేసుకున్న నటి శోభిత శివన్న, పెళ్లి తర్వాత తన భర్తతో కలిసి హైదరాబాద్‌లో నివసం ఉంటోంది.ఏం జరిగిందో తెలియదు కాదు కానీ ఆదివారం తన ఫ్లాప్‌లో శోభిత విగతజీవిగా కనిపించింది. శోభిత ఆకస్మిక మరణ వార్త బయటకు రావడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు దిగ్భ్రాంతికి గురయ్యారు. శోభిత మరణంతో ఆమె కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలియగానే ఆమె కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని శోభిత నివాసానికి చేరుకున్నారు. ఉస్మానియా హస్పటల్ పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బెంగళూరుకు తరలిస్తారని తెలుస్తోంది. శోభిత మరణంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## పుష్ప 2పై షాకింగ్ ట్వీట్ పెట్టి డిలీట్ చేసిన టీడీపీ ఎంపీ



ఏపీలో టికెట్ రేట్ ల పెంపు కోసం పుష్పా టీం మల్ల గుల్లాలు పడుతున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ఎంపీ చేసిన ఒక ట్వీట్ కలకలం రేపుతోంది. అయితే ట్వీట్ చేసిన కాసేపటికే దాన్ని డిలీట్ చేశారు.అయినా సరే అప్పటికే స్క్రీన్ షాట్లు అందుబాటులోకి వచ్చేయడంతో ఆ స్క్రీన్ షాట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అల్లు అర్జున్ గురించి ఆ ట్వీట్ చేసింది మరెవరో కాదు నంద్యాల తెలుగుదేశం పార్టీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె అయిన ఆమె తొలుత బిజెపిలో ఆక్టివ్ గా ఉండేవారు. తర్వాత టిడిపి ఎంపీ టికెట్ రావడంతో టిడిపిలో జాయిన్ అయిన ఆమె మొన్నటి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందారు. అయితే ఎన్నికలకు ముందు నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న శిల్పా రవిచంద్ర రెడ్డి ఇంటికి అల్లు అర్జున్ వెళ్లిన అంశాన్ని ప్రస్తావిస్తూ ఆమె ట్వీట్ చేశారు.అల్లు అర్జున్ గారు నంద్యాలలో మీరు చేసిన ఎలక్షన్ క్యాంపెయిన్ మా జనాలు ఇంకా మర్చిపోలేదు. నంద్యాలలో మీరు ఎలా అయితే ప్రీ ఎలక్షన్ ఈవెంట్ నిర్వహించారో అలాగే ఒక ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా నిర్వహిస్తారని కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు. నంద్యాల వెళ్లాలనే మీ సెంటిమెంట్ మాకు బాగా వర్క్ అయింది. కాబట్టి మీ సెంటిమెంట్ ఇప్పుడు మా సెంటిమెంట్ అయింది. పుష్ప 2 సినిమా కూడా ప్యాన్ ఇండియా లెవెల్ లో సక్సెస్ అవ్వాలి అంటూ ఆమె వ్యంగంగా ట్వీట్ చేసినట్లు కనిపిస్తోంది. అయితే ఏమైందో ఏమో తెలియదు కానీ ట్వీట్ చేసిన కొద్దిసేపటికే దాన్ని ఎడిట్ చేశారు. ఆ తర్వాత డిలీట్ కూడా చేశారు. అయితే ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పుష్ప టికెట్ రేట్లు పెంచుతుందా లేదా అనేది హాట్ టాపిక్ అవుతోంది.

## సన్నీలియోన్ కోసం ఎగబడిన జనం.. అర్ధరాత్రి హంగామా..!

హైదరాబాదులోని జూబ్లీహిల్స్‌లోని ఇల్యూజన్ పబ్‌లో బాలీవుడ్ నటి సన్నీలియోన్ కార్యక్రమాన్ని రద్దు చేశారు. ఈ డిజే ఈవెంట్ పోలీసుల జోక్యంతో ఆపేశారు.నవంబర్ 30 శనివారం రాత్రి ఇల్యూజన్ పబ్‌లో బాలీవుడ్ నటి సన్నీలియోన్ కార్యక్రమం ఉందని నిర్వాహకులు ప్రకటించారు. రాత్రి 11 గంటల నుంచి 12:30 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. దీంతో బుక్‌మైషో ద్వారా టిక్కెట్లను అమ్మకానికి పెట్టారు. దీంతో పెద్ద ఎత్తున టికెట్లు అమ్ముడయ్యాయి. అయితే ఈ కార్యక్రమానికి నిర్వాహకులు పోలీసుల అనుమతి కోరారు.ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ పోలీసులు అనుమతి నిరాకరించారు. అయినప్పటికీ నిర్వాహకులు కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించలేదు. దీంతో ఈవెంట్ ఉంటుందని దాదాపు 500 మంది ఇల్యూజన్ పబ్ వద్దకు వచ్చారు. రాత్రి 8 గంటల నుంచి టికెట్లు బుక్ చేసుకున్న వారు రావడం మొదలు పెట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి భారీగా చేరుకున్నారు. నిర్వాహకులతో మాట్లాడారు. కార్యక్రమం నిర్వహిస్తే ఇబ్బందులు వస్తాయని చెప్పారు. దీంతో చివరి నిమిషంలో నిర్వాహకులు కార్యక్రమాన్ని రద్దు చేశారు.సన్నీ లియోన్ అనారోగ్యం కారణంగా ఈవెంట్ రద్దు చేస్తున్నట్లు వీడియో విడుదల చేశారు. దీంతో అక్కడి వచ్చిన వరకు నిరాశతో వెనుదిరిగారు. కాగా తమ టికెట్ల డబ్బులు రిఫండ్ చేయాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా సుమారు 100 మంది పోలీసులు రాత్రి ఒంటి గంట వేదిక దగ్గరే ఉన్నారు. కార్యక్రమం జరగదని స్పష్టం చేశారు. ఈ మధ్య పోలీసులు పబ్ ల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. పబ్ ల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ సూపర్ 300.. సింధు, లక్ష్యసేన్, గాయత్రీ - ట్రీసాకు టైటిల్స్



లఖ్‌నవూ: సయ్యద్ మోదీ అంతర్జాతీయ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో మహిళల డబుల్స్‌లో గాయత్రి గోపీచంద్– ట్రీసా జాలీ జోడీ అదరగొట్టింది.ఫైనల్‌లో 21–18, 21–11 తేడాతో బావో లి జింగ్, లీ కియాన్ (చైనా) ద్వయంపై వరుస గేమ్‌ల విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. గాయత్రి–ట్రీసా జోడీకిది తొలి సూపర్ 300 టైటిల్ కావడం విశేషం. ఈ టోర్నీలో టైటిల్‌ను గెలిచిన తొలి భారత మహిళల డబుల్స్ జోడీగా రికార్డు సృష్టించింది. ఈ జోడీ 2022 ఎడిషన్‌లో రన్నరప్‌గా నిలిచింది.సింగిల్స్ టైటిల్సూ మనవే..మహిళల సింగిల్స్ పీవీ సింధు ఘన విజయం సాధించింది. చైనాకు చెందిన వు లు యుపై 21–14, 21–16తో గెలుపొందింది. 2017, 2022 తర్వాత సింధు మూడోసారి ఈ టైటిల్ గెలుపొందడం విశేషం. మరోవైపుపురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ కూడా ఫైనల్‌లో గెలుపొందాడు. సింగపూర్‌కు చెందిన జియా హెంగ్ జేసన్ తేపై 21–6, 21–7తో విజయం సాధించాడు.మిక్స్‌డ్ డబుల్స్, పురుషుల డబుల్స్‌లో నిరాశ మిక్స్‌డ్ డబుల్స్, పురుషుల డబుల్స్‌లో మాత్రం భారత్‌కు నిరాశే మిగిలింది. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో అయిదో సీడ్ తనీషా– ధ్రువ్ 21–18, 14–21, 8–21తో డెచాపోల్, డెచాపోల్ (థాయ్‌లాండ్) చేతిలో పరాజయం పాలయ్యారు.పురుషుల డబుల్స్ ఫైనల్‌లో పృథ్వీ– ప్రతీక్ జోడీ పోరాడింది. 71 నిమిషాలపాటు సాగిన టైటిల్ పోరులో 14–21, 21–19, 17–21తో హువాంగ్ డి, లియు యాంగ్ (చైనా) ద్వయం భారత జోడీపై విజయం సాధించింది.

## భారత్ ఆల్‌రౌండ్ షో.. ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్‌పై ఘన విజయం



కాన్‌బెరా: ఆస్ట్రేలియాతో డే/నైట్ టెస్టు ముంగిట ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్‌తో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో భారత్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.గులాబీ బంతితో జరిగిన ఈ మ్యాచ్‌ను 50 ఓవర్ల చొప్పున నిర్వహించాలనుకున్నారు. మ్యాచ్ ప్రారంభమైన కొద్దిసేపటికే వరుణుడు అంతరాయం కలిగించడంతో 46 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్ 43.2 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ సామ్ కాన్‌స్టస్ (107బీ 97 బంతుల్లో 14 ఫోర్లు, 1 సిక్స్) శతకం బాదాడు. 241 పరుగుల లక్ష్యాన్ని భారత్ 42.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇది ప్రాక్టీస్ మ్యాచ్ కాబట్టి మిగిలిన 3.1 ఓవర్లలో కూడా భారత్ బ్యాటింగ్ చేసింది. 46 ఓవర్లలో భారత్ 257/5 స్కోరు చేసింది.బౌలింగ్‌లో అదరగొట్టిన టీమ్‌ఇండియా.. బ్యాటింగ్‌లోనూ సత్తాచాటింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (45బీ 59 బంతుల్లో 9 ఫోర్లు), కేఎల్ రాహుల్ (27 రిటైర్డ్ హర్ట్‌బీ 44 బంతుల్లో 4 ఫోర్లు) శుభారంభం అందించారు. తర్వాత వచ్చిన శుభ్‌మన్ గిల్ (50 రిటైర్డ్ హర్ట్‌బీ 62 బంతుల్లో 7 ఫోర్లు), నితీశ్ కుమార్ రెడ్డి (42బీ 32 బంతులలో 5 ఫోర్లు, 1 సిక్స్), వాషింగ్టన్ సుందర్ (42బీబీ 36 బంతుల్లో 5 ఫోర్లు), రవీంద్ర జడేజా (27బీ 31 బంతుల్లో) రాణించారు. నాలుగో స్థానంలో వచ్చిన కెప్టెన్ రోహిత్ (3) మాత్రం నిరాశపర్చాడు. కోహ్లీ బ్యాటింగ్‌కు దిగలేదు. ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్ బౌలర్లలో చార్లీ ఆండర్సన్ 2, లాయిడ్ పోప్, రెన్‌షా చెరో వికెట్ పడగొట్టారు. డిసెంబరు 6 నుంచి భారత్, ఆసీస్ మధ్య రెండో టెస్టు (పింక్ బాల్ టెస్టు) ప్రారంభంకానుంది. డే/నైట్ జరిగే ఈ మ్యాచ్‌కు అడిలైడ్ ఓవల్ మైదానం ఆతిథ్యం ఇవ్వనుంది.ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్ బ్యాటర్లలో కాన్‌స్టస్‌తోపాటు తొమ్మిదో స్థానంలో వచ్చిన హన్నో జాకబ్స్ (61బీ 61 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. జాక్ క్లేటన్ (40బీ 52 బంతుల్లో 6 ఫోర్లు) రాణించాడు. భారత బౌలర్లలో యువ పేసర్ హర్షిత్ రాణా (4/44) అదరగొట్టాడు. ఆకాశ్ దీప్ 2, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు.

## భారత్‌తో మ్యాచ్.. ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్ 240 ఆలౌట్



కాన్‌బెరా: ఆస్ట్రేలియాతో డే/నైట్ టెస్టు ముంగిట ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్, భారత్ (%ూవీశ× జం ×చీణ%) మధ్య గులాబీ బంతితో వార్మప్ మ్యాచ్ జరుగుతోంది.తొలి రోజు టాస్ పడకుండానే ఆట వర్షార్పణం కాగా.. ఆదివారం, రెండో రోజు (చివరి) ఇరుజట్లు 50 ఓవర్ల చొప్పున మ్యాచ్ ఆడేందుకు అంగీకరించాయి. టాస్ గెలిచి భారత్ బౌలింగ్ ఎంచుకుంది. మ్యాచ్ ప్రారంభమైన కొద్దిసేపటికే వరుణుడు అంతరాయం కలిగించడంతో 46 ఓవర్లకు కుదించారు. ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్ 43.2 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ సామ్ కాన్‌స్టస్ (107బీ 97 బంతుల్లో 14 ఫోర్లు, 1 సిక్స్) శతకం బాదాడు. తొమ్మిదో స్థానంలో వచ్చిన హన్నో జాకబ్స్ (61బీ 61 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. జాక్ క్లేటన్ (40బీ 52 బంతుల్లో 6 ఫోర్లు) రాణించాడు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా 4, ఆకాశ్ దీప్ 2, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు.7 పరుగులు.. 5 వికెట్లు ఇన్నింగ్స్ ఆరంభంలోనే మాథ్యూ రెన్‌షా (5), జేడెన్ గుడ్విన్ (4)లను భారత బౌలర్లు పెవిలియన్‌కు పంపారు. దీంతో పీఎం ఎలెవన్ 22 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో కాన్‌స్టస్, క్లేటన్ జోడీ నిలకడగా ఆడి ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టింది.ఈ దశలో క్లేటన్, ఆలివర్ డేవిస్ (0)ను హర్షిత్ రాణా మూడు బంతుల వ్యవధిలో పెవిలియన్‌కు పంపి భారత్‌కు ఉపశమనాన్ని ఇచ్చాడు. హర్షిత్ తన తర్వాతి ఓవర్‌లో జాక్ ఎడ్వర్డ్స్ (1), సామ్ హార్పర్ (0)లను వెనక్కి పంపాడు. కాసేపటికే ప్రసిద్ధ్ బౌలింగ్‌లో ఐడాన్ (4).. నితీశ్‌కు చిక్కాడు. దీంతో ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్ ఏడు పరుగుల వ్యవధిలో ఐదు వికెట్లు కోల్పోయింది.150కే ఆలౌట్ అవుతుందని అనుకుంటే.. కాన్‌స్టస్‌కు ఎక్కువగా స్ట్రైకింగ్ ఇవ్వకుండా వేగంగా పరుగులు రాబట్టాడు. ఈ జోడీ ఎనిమిదో వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. 90 బంతులలో శతకం పూర్తి చేసుకున్న కాన్‌స్టస్ ఆకాశ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. జాకబ్స్ చివరి వికెట్‌గా పెవిలియన్ చేరాడు.